

# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ఏపీ రాష్ట్ర ప్రయోజనాలే ఇప్పుడు నాకు ముఖ్యం. దీనిపై ప్రజల్లో అవగాహన, చైతన్యం తీసుకొచ్చి సెట్ చేయటమే నా ముందున్న లక్ష్యం. పెద్ద బాధ్యత నాపై ఉన్నప్పుడు పెద్ద ఆలోచనలూ అవసరం. పొత్తులపై ఎవరెవరో మాట్లాడే వాటికి ఇప్పుడు స్పందించి చులకన కాదల్చుకోలేదు. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



## మహాశక్తిగా మహిళా శక్తి

- నేడు టీడీపీ ప్రచారోద్యమం ప్రారంభం
- వాహనాలు ప్రారంభించనున్న పార్టీ అధినేత చంద్రబాబు
- చంద్రన్నతోనే మహిళా సంక్షేమం సాధ్యం
- మహిళలకు రాజకీయంగా పెద్దపీట వేసింది తెలుగుదేశమే

అమరావతి: టీడీపీ జాతీయ కార్యాలయంలో ఈ నెల 14వ తేదీ శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు మహాశక్తి కార్యక్రమాన్ని కేంద్ర కార్యాలయంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని నియోజకవర్గాలలోని మహిళా నేతలు పాల్గొననున్నారు. అనంతరం ప్రత్యేకంగా మహాశక్తి కోసం ఏర్పాటు చేసిన వాహనాలను చంద్రబాబు నాయుడు జెండా ఊపి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటలకు మొదలవుతుంది. మహానాడు వేదికగా ప్రత్యేకంగా మహిళల కోసం ప్రకటించిన "మహాశక్తి" కార్యక్రమంపై అవగాహన కల్పిస్తారు. మహిళా శక్తిని మహాశక్తిగా చేయాలని, పేదవారిని ధనికులుగా చేయాలనే దృఢ సంకల్పంతో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పథకాల మ్యానిఫెస్టోను ఎన్టీఆర్ శతజయంతి రోజున ప్రకటించారు. పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వస్తోంది. ఇంటిని సమర్థవంతంగా నడిపే మహిళ, రాజకీయాల్లోనూ మరింతగా రాణించి


మిగతా 2లో..

## జగన్ పాలన - సర్వ జనుల పీడన



అవకతవక పాలనలో సామాన్య ప్రజలు ప్రధానంగా రెండు విధాలుగా వంచనకు గురై పీడింపబడతారు. వర్తమానంలో తామెదుర్కొంటున్న కష్ట నష్టాలలో తామెన్నుకున్న ప్రభుత్వం అండగా నిలబడనప్పుడు వారు మరింతగా కృంగిపోతారు... రేపటిపై ఆశతో బతికే సగటు జీవి అట్టి ఆశ కూడా కనుమరుగైనప్పుడు కోలుకోలేని నైరాశ్యానికి గురౌతాడు.

4



### బీఎస్ రావు మృతికి చంద్రబాబు సంతాపం

శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బీఎస్ రావు మృతికి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సంతాపం తెలిపారు. విద్యారంగంలో సేవలకు బీఎస్ రావు తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జాబిలి వైపుకు మూడోసారి నింగిలోకి నేడే!



చంద్రయాన్-3 ప్రయోగం నేడు

142 కోట్ల భారతీయుల ఉత్కంఠత నడుమ సర్వ మానవాళి ప్రయోజనాల కోసం చంద్రమండలానికి సంబంధించిన రహస్యాలను తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా 'చంద్రయాన్-3' నేడు జాబిలివైపు నింగిలోకి దూసుకుపోనుంది. నెల్లూరు జిల్లా శ్రీహరికోట వద్ద నున్న సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి నేటి మధ్యాహ్నం 2.35 నిమిషాలకు ఈ పయనం మొదలుకానుంది.

3

### దేశమంతా చూసేలా మంగళగిరిని అభివృద్ధి చేస్తా



3

పార్టీలో వందలాది మంది చేరికల సందర్భంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



### రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరుతో భారీ దోపిడీ

- దారి మళ్లిన రూ.900 కోట్లు
- నేరుగా ప్రైవేట్ కంపెనీల ఖాతాల్లోకి రుణం సొమ్ములు
- సీబీఐ విచారణ జరిపించాలి
- టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

2

యువగళం జైత్రయాత్ర

## నేడు యువగళం పాదయాత్రకు విరామం.. రేపు యథావిధిగా పునఃప్రారంభం

యువగళం

చైతన్యరథం

## లోకేష్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన అచ్చెన్న

**పాదయాత్ర 2000 కి.మీల పూర్తి చేసుకోవడంపై హర్షం వ్యక్తం**

ఉండవల్లి (చైతన్యరథం): యువగళం పాదయాత్ర 2000 కి.మీల మైలురాయి పూర్తి చేసుకోవడాన్ని హర్షిస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు యువనేత నారా లోకేష్‌ను కలిసి ప్రత్యేకంగా అభినందించారు. గురువారం తన సహచర ఎమ్మెల్యేలైన పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్‌లతో కలిసి ఉండవల్లిలోని నివాసంలో లోకేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా సాగుతున్న యువగళం పాదయాత్ర చరిత్ర సృష్టించబోతుందన్నారు.



# రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరుతో భారీ దోపిడీ

- దారి మళ్లిన రూ.900 కోట్లు
- నేరుగా ప్రైవేట్ కంపెనీల ఖాతాల్లోకి రుణం సొమ్ములు
- సీబీఐ విచారణ జరిపించాలి
- టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



విజయవాడ: వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఈ రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ విమర్శించారు. విజయవాడలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో మరో భారీ స్కామ్ చోటు చేసుకుందన్నారు. రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరుతో భారీ దోపిడీ జరిగింది. రాయలసీమ కరవు నివారణ కార్పొరేషన్ పేరుతో అప్పులు తెచ్చారు. ఆ రుణాలను నేరుగా ప్రైవేట్ కంపెనీల ఖాతాల్లోకి మళ్లించారు. సుమారు రూ.900 కోట్ల డబ్బులు దారి మళ్లాయి. ఏ రాష్ట్రంలో జరగని విధంగా నిధుల దోపిడీ జరిగింది. నిధుల దోపిడీపై సీబీఐ విచారణ జరపాల్సిన అవసరం చాలావుంది. ఎలక్ట్రో మెకానికల్ వర్క్స్ నిమిత్తం తీసుకున్న రుణం ఏమైందో ప్రజలకు తెలపాలి. ఎలక్ట్రో మెకానికల్ వర్క్స్ జరిగాయా, లేవా చెప్పాలి. పీఎఫ్‌సీ, ఆర్ఈసీలోని కొందరు ఈ గోల్‌మాల్‌లో భాగస్వాములుగా వున్నారు. ఈ ఏడాది మార్చి 29న బ్యాంక్ గ్యారెంటీ ఇస్తూ గెజిట్ జారీ చేస్తే మూడు రోజుల్లో రుణం ఇచ్చేశారు. తీసుకున్న రుణానికి చెల్లింపులు జరిపేస్తున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వం తీసుకున్న రుణం కన్సాలిటేడె ఫండ్‌లోకి రావాలి. కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లోకి వచ్చిన తరువాత మాత్రమే అది బయటికి పోవాలి. బేవరేజెస్ కార్పొరేషన్ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇదే విషయం స్పష్టం చేసింది. ఒక కార్పొరేషన్ చేసినప్పుడు కనీసం ఆ కార్పొరేషన్ అకౌంట్ లోకి రావాలి. ప్రభుత్వ కార్పొరేషన్‌లలోకి ఒక రూపాయి కూడా రాలేదు. అప్పులు తిరిగి కట్టడం ప్రారంభించారు. అనేక ప్రభుత్వ శాఖలకు సంబంధించి మరీ ముఖ్యంగా ఆర్థిక శాఖకు సంబంధించిన ఆర్థిక నిర్వహణ పట్ల అనేక లోటుపాట్లు అవకతవకలు జరిగాయి. ఈ విషయంపై గవర్నర్‌ను కలిసి నివేదికలిచ్చాం. ఇవన్నీ నిజాలే అని కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన కాగ్ కూడా నిర్ధారించింది. దేశంలో ఏ రాష్ట్రానికి ఇవ్వని విధంగా సమర్థతలేని సర్టిఫికెట్ ఈ రాష్ట్రానికి వచ్చింది. మాకు అకౌంట్స్ చూపలేదని కాగ్ రిపోర్ట్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఇలా గోల్ మాల్ కు రాష్ట్ర ఆర్థిక శాఖ నాయకులు తెరతీశారు. వైసీపీ పెద్దల ఆశీస్సులతోనే ఇదంతా జరిగింది. రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్టుల పేరుతో భారీ దోపిడీకి ఈ ప్రభుత్వం తెరతీసింది. రాయలసీమలో కరువును నివారించడానికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పెడతామని భారీగా దోపిడీ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై సీబీఐ విచారణ జరగాలి. పనులు ఎక్కడ జరిగాయో ప్రభుత్వం చూపించాలి. జరిగిన కుంభకోణంపై సీబీఐచే విచారణ జరగాలి. సీమ కరవు నివారణ ప్రాజెక్టుల పేరుతో భారీ దోపిడీ జరిగిందనడానికి అనేక సాక్ష్యాలు ఉన్నాయి.. లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం రూ. 3 వేల కోట్ల అప్పు తెచ్చారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ) ద్వారా ప్రభుత్వం అప్పులు తెచ్చింది. ఈ స్కామ్‌లో పీఎఫ్‌సీ, ఆర్ఈసీ పాత్ర, ప్రభుత్వ పాత్ర చాలా వుంది. రాయలసీమ కరవు నివారణ ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వం చేసిన ఇంత పెద్ద భారీ స్కామ్ వెలుగులోకి రావాలి. సీబీఐ ఎంక్వైరీ ద్వారా మాత్రమే ఇది వెలుగులోకి రాగలదు. ఈ భారీ ఆర్థిక కుట్ర వెనక ఉన్న లోతులు తెలియాలి. నిజాలు వెలుగులోకి రావాలని కేశవ్ డిమాండ్ చేశారు.

## హంద్రీనీవా



రాయలసీమ 4 జిల్లాలలో 6 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేస్తూ 33 లక్షల మందికి త్రాగునీరు అందించి, రాయలసీమ రైతుల కష్టాలు తీర్చటంకోసం "హంద్రీనీవా" ప్రాజెక్ట్ రూపకల్పన చేసిన రైతు బాంధవుడు అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### మొదటిసారి ముఖ్యమంత్రిగా...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1995 సెప్టెంబర్ 1న బాధ్యతలు చేపట్టారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్



# మహాశక్తిగా మహిళా శక్తి

(మొదటి పేజీ తరువాయి)



సత్తా చాటగలదని గుర్తించిన అన్న ఎన్టీఆర్ పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించారు. దానికి కొనసాగింపుగా చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా పథకానికి శ్రీకారం చుట్టి వారి జీవన స్థితిగతులను మార్చారు. మహిళల పేరుమీద ఇళ్లపట్టాలు, ఇంటి నిర్మాణం, భూమి కొనుగోలు వంటి పథకాలు ఎన్నో ఆచరణాత్మకంగా అమలు చేసి చూపించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తే మ్యానిఫెస్టోలో మహిళల కోసం పొందుపర్చిన ప్రతి అంశాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసి చూపుతుంది. ప్రతి మహిళ మహాశక్తి కార్యక్రమ ప్రారంభోత్సవానికి హాజరై విజయవంతం చేయాలని పార్టీ ఆదేశించింది. మహాశక్తి కార్యక్రమానికి నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర, పార్లమెంట్, నియోజవర్గ, మండల, గ్రామ, వార్డు కమిటీలోని మహిళాసభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా ఎంపీటీసీలు, మహిళా కౌన్సిలర్లు, మహిళా కార్పొరేటర్లు, మహిళా సర్పంచులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు.

చైతన్యరథం

# దేశమంతా చూసేలా మంగళగిరిని అభివృద్ధి చేస్తా

### -పార్టీలో వందలాది మంది చేరికల సందర్భంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



అమరావతి: తనని ఎమ్మెల్యేగా గెలిపిస్తే దేశమంతా మంగళగిరి నియోజకవర్గం వైపు చూసేలా ప్రగతిపథంలో నడిపిస్తానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో గురువారం నారా లోకేష్ సమక్షంలో మంగళగిరి నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తాను స్వల్ప తేడాతో ఓడిపోయినా నాలుగేళ్లుగా నియోజకవర్గంలో ప్రజల కోసం 23 సంక్షేమ పథకాలు- అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నానని తెలిపారు. ఆరోగ్యరథం, పెళ్లికానుక, తోపుడు బండ్లు, జలధార, కుట్టుమిషన్లు, వెల్డింగ్ మిషన్లు, పండగ కానుకలు, చేనేతలు-స్వర్ణకారుల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత తనదేనన్నారు. మన రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో ఏ ఒక్క ఎమ్మెల్యే అయినా, ఓడిపోయిన వారైనా నేను చేసినట్టు సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేశారేమో కనుక్కోండని ప్రజలకి సూచించారు. మీరు రెండుసార్లు గెలిపించిన ఎమ్మెల్యే వల్ల మీ జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? నేను చేసిన సంక్షేమంలో కనీసం 10 శాతం అయినా చేశారా అని ప్రశ్నించగా లేదంటూ జనాలు జవాబిచ్చారు. తనని గెలిపిస్తే పేదరికం లేని, ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. నేను పాదయాత్రలో వున్నా మనసంతా మంగళగిరిపైనే ఉంటుందన్నారు. ప్రతీరోజూ మంగళగిరి నియోజకవర్గం, ప్రజల బాగోగుల గురించి తెలుసుకుంటూనే ఉంటానన్నారు. ఎవరైనా కష్టంలో ఉన్నానని, సమస్య ఉందని మెసేజ్ పంపినా కూడా స్పందిస్తానని భరోసా ఇచ్చారు. వైకాపా పాలనలో అభివృద్ధి లేదని, ధరలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత, మహిళలు, రైతులు, నిరుద్యోగుల కోసం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించారన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి అందరి జీవితాలు బాగుపడతాయన్నారు.

కోర్టు పని మీద జనచైతన్యయాత్ర యువగళం పాదయాత్రకి స్వల్ప విరామం ఇచ్చి ఇక్కడికి వచ్చిన లోకేష్ సమక్షంలో జాయినింగ్ కార్యక్రమాలు జాతరలా సాగాయి. వందలాది మంది వైకాపా వాళ్లు తమ కుటుంబాలతో కలిసి వచ్చి తెలుగుదేశం వెంటే తాముంటామంటూ నినదించారు. అందరికీ పసుపు కండువాలు కప్పి తెలుగుదేశంలోకి లోకేష్ ఆహ్వానించారు. నేటి నుంచి మనమంతా టీడీపీ కుటుంబసభ్యులమని, టీడీపీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా పనిచేద్దామని పిలుపునిచ్చారు. పార్టీలో చేరినవారు, టీడీపీ నేతలతో లోకేష్ సెల్ఫీలు దిగారు.

### డాక్టర్ బి.ఎస్.రావు మృతికి లోకేష్ సంతాపం

శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ బి.ఎస్.రావు మృతికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. వైద్యునిగా, విద్యావేత్తగా బి.ఎస్.రావు సేవలు చిరస్మరణీయం. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని లోకేష్ వెల్లడించారు.





# జాబిలి వైపుకు మూడోసారి నింగిలోకి నేడే!

చంద్రునిపై ఇప్పటి వరకు వ్యోమనౌకలను దించగలిగిన దేశాలు కేవలం 3 మాత్రమే. అవి.. అమెరికా, రష్యా, చైనా. దీనిని బట్టి ఈ దిశలో మన దేశం చేస్తున్న ప్రయత్నం సాంకేతిక, వైజ్ఞానిక పరంగా ఎన్ని సవాళ్లతో కూడినదో అర్థమౌతోంది. సెప్టెంబర్ 2019లో భారతదేశం చేపట్టిన చంద్రయాన్-2 పాక్షికంగా విఫలమైన నేపథ్యంలో ఆ అనుభవాల నుంచి నేర్చుకొని నేడు మొదలుకానున్న మూడవ ప్రయత్నంలో మన వ్యోమనౌకను జాబిలిపై దించి విజయం సాధించాలని భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఎంతో పట్టుదలతో పటిష్టంగా చంద్రాయన్-3ని రూ.613 కోట్ల ఖర్చుతో చేపట్టింది.

అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతున్న భారత్ 2008లో చంద్రాయన్-1ని విజయవంతంగా చేపట్టింది. పరిమిత లక్ష్యాలతో చేసిన ఆ మొదటి ప్రయత్నంలోనే చంద్రుని కక్షలోకి ప్రవేశించి జాబలిపై నీటి వనరులు ఉన్నట్లు నిర్ధారించి ప్రపంచానికే శుభవార్త తెలియజేయటం జరిగింది.

రెండవ ప్రయత్నంలో మన వ్యోమనౌకను చంద్రునిపై దింపాలనే లక్ష్యంతో 2019లో చేపట్టిన చంద్రయాన్-2 పాక్షికంగా విఫలమైంది. చంద్రుని కక్షలోకి ప్రవేశించటం వరకు అన్ని దశల్లో సఫలమై.. చివరి దశలో విక్రమ్ పేరు గల ల్యాండర్‌ను, ప్రజ్ఞాన్ పేరున్న రోవర్‌ను జాబిలిపై దించే దశలో సాఫ్ట్‌వేర్ లోపం వలన అది విఫలమైంది. ఊహించిన వేగం కంటే ఎక్కువ వేగంతో ల్యాండర్ పయనించి చంద్రుని ఉపరితలాన్ని ఢీకొనడంతో ఆశించిన లక్ష్యం నెరవేరలేదు. అయితే.. చంద్రయాన్-2లో భాగమైన ఆర్బిటర్ ఇంకా చంద్రుని కక్ష్యలో తిరుగుతూ కొంత సమాచారాన్ని పంపిస్తోంది.

చంద్రయాన్-3 మరో విశేషత ఎమంటే.. మన వ్యోమ నౌకను చంద్రుని దక్షిణ ధృవంపై దించే ప్రయత్నం. ఇప్పటివరకు చంద్రగ్రహంపై దిగిన వ్యోమ నౌకలు దక్షిణ ధృవానికి చాలా దూరంగా చంద్రుని భూమద్య రేఖకు సమీపంలో దించబడ్డాయి. ఎందుకంటే.. భూమధ్య రేఖ ప్రాంతం చదునుగా ఉండి వ్యోమనౌకలు ఎట్టి ఇబ్బందులు ఎదుర్కోనకుండా దిగటానికి వీలౌతుంది. ఈ ప్రాంతంలో సూర్యరశ్మి లభిస్తుండటంతో ప్రయోగాల నిమిత్తం దించబడిన పరికరాలు దీర్ఘకాలం పనిచేయగలుగుతాయి. దీనికి విరుద్ధంగా చంద్రుని ధృవప్రాంతాలు బాగా ఎగుడుదిగుడుగా ఉంటాయి. అంతేకాకుండా ఈ ప్రాంతాల్లో సూర్య కిరణాలు ప్రసరించకపోవటంతో మైనస్ 250 డిగ్రీల చలితో ఉంటాయి. ఇట్టి పరిస్థితుల్లో.. చంద్రుని ధృవ ప్రాంతాల తీరు తెన్నులు పూర్తి భిన్నంగా ఉంటాయి. సూర్యరశ్మి తగలని ఈ ప్రాంతాల్లో రేడియోధార్మికత లేకపోవటంతో ఆ ప్రాంతం లక్షణాలను పరిశీలిస్తే ఎంతో విలువైన జ్ఞానంతో కూడిన సమాచారం లభిస్తుంది. ఇతరులు చేయని ప్రయత్నాన్ని చంద్రయాన్-3 ద్వారా ఇస్రో చేపట్టటం విశేషం.

చంద్రయాన్-3 మూడు లక్ష్యాలతో చేపట్టబడుతోంది... చంద్రుని ఉపరితలంపై వ్యోమనౌకను అనుకున్న విధంగా క్షేమంగా దించటం, అటు ఇటు తిరుగుతూ నిర్దేశించిన ప్రయోగాలను చేపట్టగలిగే ప్రజ్ఞాన్ రోవర్ సామర్థ్యాన్ని ప్రదర్శించి, పరీక్షించటం మరియు చంద్రగ్రహం నిర్మాణ తీరు తెన్నులను మరింత లోతుగా అవగాహన చేసుకోవటం.

నేటి మధ్యాహ్నం లాంచ్ వెహికల్ ఎల్.వీఎం-3 ఎం-4 ద్వారా నింగిలోకి ఎగిసిన నెల తరువాత చంద్రాయన్-3 చంద్రుని కక్ష్యలోకి ప్రవేశించి ఆగస్టు 23, 24 తేదీలలో ల్యాండర్, రోవర్ జాబిలిపై దిగేలా ఇస్రో ప్రణాళిక చేసింది. 1752 కిలోల ల్యాండర్, 26 కిలోల రోవర్ తో పాటు ఈ రెండింటిని భూకక్ష్యలో నుంచి చంద్రుని కక్ష్యలోకి ప్రవేశపెట్టే ప్రపల్షన్ మోడ్యూల్ తో కలిపి మొత్తం 3,900 కిలోల పేలోడ్ ను జాబిలివైపు ఇస్రో పంపిస్తోంది.

చంద్రయాన్ -3 సఫలం కావాలని మన దేశ ప్రజలు కోరుకుంటున్నారు.

చైతన్యరథం

# జగన్ పాలన -
# సర్వ జనుల పీడన

అవకతవక పాలనలో సామాన్య ప్రజలు ప్రధానంగా రెండు విధాలుగా వంచనకు గురై పీడింపబడతారు. వర్తమానంలో తామెదుర్కొంటున్న కష్ట నష్టాలలో తామెన్నుకున్న ప్రభుత్వం అండగా నిలబడనప్పుడు వారు మరింతగా కృంగిపోతారు... రేపటిపై ఆశతో బతికే సగటు జీవి అట్టి ఆశ కూడా కనుమరుగైనప్పుడు కోలుకోలేని నైరాశ్యానికి గురౌతాడు. ఒక్క ఛాన్స్ అంటూ అర్థించి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి పాలనలో పేదలు, సగటు జీవులు రోజు రోజుకు పెరుగుతున్న నేటి భారంతోపాటు కనుమరుగౌతున్న రేపటి ఆశతో రెంటికి చెడ్డ రేవడిలా విలవిలలాడుతున్నారు.



రాష్ట్ర అసెంబ్లీకి త్వరలో ఎన్నికలు జరుగనున్న తరుణంలో.. గత నాలుగేళ్లకు పైగా జగన్‌రెడ్డి ప్రజలకు, నవ్యాంధ్రకు ఒరగబెట్టిందేమిటి, పలు రకాలైన ఆయన నిర్వాకాల పరిణామాలేమిటి? అన్న విషయాలపై విస్తృత చర్చ జరుగుతోంది. ఆయన పాలనలో ఏ వర్గం ప్రజలు సంతృప్తితో ఉన్నారు అన్న ప్రశ్నకు ఎంత వెదికినా సమాధానం దొరకటంలేదని రాజకీయ పరిశీలకులు, విశ్లేషకులు అంటున్నారు.

బటన్ నొక్కుడు సంక్షేమం పేరిట పేదలకు తానెంతో చేశానని నమ్మించడానికి ఆపసోపాలు పడుతున్న జగన్‌రెడ్డి పార్శ్వం ఒకవైపు.. నవ్యాంధ్రను శీఘ్ర ప్రగతిపథంపై నడిపించి అంద రికీ లాభించే రాజధాని అమరావతి విధ్వంసం, అగమ్యగోచరమైన జీవనాడి పోలవరం ప్రాజెక్టుతో కూడిన కోణం మరోవైపు.. విలవిలలాడుతున్న అన్ని వర్గాల ప్రజలకు స్పష్టంగా అర్థమైంది. జగన్‌రెడ్డి యొక్క ఈ రెండు కోణాల నడుమ ప్రజల బతుకులు బుగ్గవటం నేటి కఠోర వాస్తవం.

వివిధ వర్గాల ప్రజలు ఏ విధంగా వంచనకు, పీడనకు గురౌతున్నారో పరిశీలించాల్సిన అవసరం వుంది. ఏ ప్రభుత్వమైనా అత్యంత ప్రాధాన్యత నివ్వాల్సిన పేద వర్గాల వర్తమాన స్థితిగతులు, వాటికి కారణభూతమైన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వైఖరితో ప్రారంభిద్దాం:

## 1.పేదల ఆటుపోట్లు-నిరంతర పీడన

బ్రతుకు దినదినగండంగా మారినప్పుడు పేదలకు అండగా ఉండాల్సిన కనీస బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకి పెరుగుతున్న నేపథ్యంలో చేపట్టాల్సిన సహాయక చర్యలను జగన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. పైపైకి పాకుతున్న పెట్రోలు, డీజిల్ ధరలు సామాన్యుడి దైనందిక జీవనాన్నే కాక ఆర్థిక ప్రగతిపై కూడా వ్యతిరేక ప్రభావం చూపుతాయి. ఈ వాస్తవాన్ని గమనించిన పలు రాష్ట్ర ప్రభుత్వాలు వాటి ధరలను తగ్గించేందుకు చర్యలు చేపట్టగా.. జగన్‌రెడ్డి మాత్రం స్పందించలేదు. రేషన్ కార్డులున్నవారికి గత తెలుగుదేశం ప్రభుత్వం పలు రకాల సరుకులు అందించగా నేటి ప్రభుత్వం మాత్రం ప్రధానంగా బియ్యానికే పరిమితమైంది. అదికూడా.. ప్రభుత్వ రేషన్ వాహనాలు వచ్చినప్పుడు మాత్రమే తీసుకోవాలంటూ పేదలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది.

ఆరోగ్యశ్రీ పథకాన్ని అస్తవ్యస్తంగా మార్చి ఈ పథకం కింద సేవలందించిన ఆసుపత్రులకు సకాలంలో బకాయిలు చెల్లించకుండా చాలామేరకు పేదలే తమ జేబు నుండి వైద్య ఖర్చులు భరించాల్సిన పరిస్థితిని సృష్టించింది జగన్ రెడ్డి ప్రభుత్వం. విద్యుత్ ధరలను భారీగా పెంచటంతో పేదల బ్రతుకులు దుర్భరంగా మారాయి. గతంలో నెలకు వంద రూపాయలు బిల్లు వస్తే నేడది మూడు రెట్లు పెరగటం పేదల సంక్షేమం కిందికి వస్తుందా?

ఇసుక సరఫరాలో జగన్ రెడ్డి అనుచరగణం భారీగా అవినీతికి పాల్పడుతుండటంతో పేదల సొంతింటి కల దూరమౌతోంది. పేదల కోసం గత తెదేపా ప్రభుత్వం 80-90 శాతం పూర్తి చేసిన ఇళ్లను కూడా నిర్లక్ష్యం చేసి ఇప్పటి వరకు వాటిని పేదలకు ఇవ్వకుండా జగన్ రెడ్డి ప్రభుత్వం పైశాచికానందాన్ని పొందుతోంది.

ప్రతిరోజు కష్టం చేసి బ్రతుకుబండిని లాగే పేదలు మద్యపానానికి అలవాటుకాగా.. వారి ఆ బలహీనతను కూడా తన దోపిడీకి వాడుకున్న ఘనుడు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. గత ప్రభుత్వంలో ఉన్న మద్యం రేట్లను మూడు రెట్లకు పైగా పెంచి ఆ మేరకు పేదలపై అదనపు భారం మోపడంతో పాటు, నాణ్యతలేని బ్రాండ్లను తన అనుచర గణం తో సరఫరా చేయిస్తూ భారీగా కమీషన్లు పొందు తూ.. పేదల కుటుంబాల్లో జగన్‌రెడ్డి చిచ్చు రగిల్చ డం అందరూ గమనిస్తున్న వాస్తవం. ఈ వైఖరి పేదలను దారుణంగా పీడించడంకాదా?

వీటితోపాటు గత తెలుగుదేశం ప్రభుత్వం దళితులు, గిరిజనులు, పేదల కోసం అమలుచేసిన పలు సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నిర్దాక్షిణ్యంగా రద్దుచేసి వారికి తీరని అన్యా యం చేశాడు. సమగ్ర పరిశీలన లేకుండా విద్యా రంగంలో మార్పులంటూ స్కూల్ విద్యను కూడా పేదలకు దూరం చేసిన ఘనత జగన్ రెడ్డిది.

పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణంలో భారీ లక్ష్యానికి బహుదూరంలో ఉండడమే కాకుండా.. ఆవాసయోగ్యంకాని దూర ప్రాంతాల్లో జగన్ కాలనీలను నిర్మించడం దేనికి సంకేతం? ఇళ్ల స్థలాల సేకరణ పేరుతో ఏడు వేల కోట్ల దోపిడీకి తెరతీయడం దోపిడీ మానసికత కాదా?

తాను చేపట్టిన 'నవరత్నాలు' తనకు బైబిల్‌తో సమానమని పదే పదే చెబుతూనే

వాటికింద ఇచ్చిన మొత్తం 40 హామీల్లో 39 హామీలను చెప్పిన మేరకు అమలు చేయకుండా ఆయా వర్గాలవారిని వంచనకు గురిచేసి తద్వారా వంచనతో పీడిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ రెడ్డిదే. గతంలో జీవనోపాధి కొరకు పలుఇతర రాష్ట్రాల నుంచి పేదలు నవ్యాంధ్రకు పెద్దఎత్తున వలస రాగా.. రివర్స్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి జమానాలో మన రాష్ట్రంలోని పేదవారు బ్రతుకు దెరువుకోసం పక్కరాష్ట్రాలకు వలస పోవటం పేదల ను ఆయన పీడిస్తున్న వైనానికి అద్దం పడుతోంది.

ఈ విధంగా వర్తమానంలో పలు రకాలుగా పేదలను పీడించడంతోపాటు వారి భవితను కూడా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దెబ్బతీస్తూ వారిని మరింతగా పీడిస్తున్నాడు. అప్పుల భారంతోటి, అనాలోచిత చర్యలతో నవ్యాంధ్ర అర్థిక ప్రగతికి తూట్లు పొడిచి రేపటి ఆశను కూడా నేలమట్టం చేసి పేదలను అథోగతిపాలు చేసిన ఘనత మిగిల్చుకుంటున్నాడు జగన్ రెడ్డి.

## 2.దళితులు, గిరిజనులు

పేదలలో ప్రధాన భాగమైన దళిత, గిరిజనుల పరిస్థితి మరింత దుర్భరమైంది. సామాజికంగాను, అర్థికంగాను కూడా ఈ వర్గాలు జగన్ రెడ్డి పుణ్యమా అని నష్టపోతున్నాయి. దళిత, గిరిజన కాలనీల్లో నివసిస్తేనే ఉచిత విద్యుత్ ఇస్తామనే నిబంధన పెట్టి తన దళిత, గిరిజన వ్యతిరేక మానసికతను వెల్లడించుకున్నాడు జగన్ రెడ్డి. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇటువంటి దుర్మార్గపు సామాజిక వివక్షను అధికారికంగా ప్రదర్శించాడు నేటి మన ముఖ్యమంత్రి. ఇది తీవ్రమైన సామాజిక పీడన కాదా?

దళిత, గిరిజనుల యువత ఉన్నత భవిత కోసం గత తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన పలు స్వయం ఉపాధి, విదేశీ విద్య వంటి 27 పథకాలను నిర్దాక్షిణ్యంగా రద్దుచేయటం వారి ఆర్థిక మూలాల పై దాడి చేయడంతో సమానం. ఇతర సామాజిక వర్గాలకు అందిస్తున్న సహాయాన్నే వీరికి అందిస్తూ దళిత, గిరిజనుల ప్రత్యేక సామాజిక, ఆర్థిక స్థితి గతుల నేపథ్యంలో వీరికంటూ ఎటువంటి ప్రత్యేక మైన పథకాన్ని అమలుచేయకపోవడంతో పాటు గతంలో వారి ఉన్నతి కోసం అమలు చేసిన పథకా ల టను రద్దు చేసి అన్నివిధాలా దళిత, గిరిజనులను పీడనకు గురిచేస్తోంది జగన్‌రెడ్డి ప్రభుత్వం.

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక దళితులు, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు, ఆకృత్యాలు పలురెట్లు పెరగటం వాస్తవమని అంకెలతో సహా నిరూపించబడింది. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను చిత్రహింసలకు గురిచేసి ఆయన మరణానికి కారణమైనప్పుడు కానీ, ఇసుక, మద్యం రేట్ల పెంపును ప్రశ్నించినందుకు దళిత యువకులు హత్య చేయబడినప్పుడుగానీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వాటిని నిర్ద్వందంగా ఖండించి తగు విధంగా హెచ్చరించివుంటే ఈ దారుణాలు పునరావృత మయ్యేయా? ఈ నిర్లిప్త వైఖరికి మూలమైన జగన్ రెడ్డి మానసికతే దళిత, గిరిజనుల సామాజిక మరియు అర్థిక నిరంతర పీడనకు ప్రధాన కారణం.

ఇతర వర్గాల ప్రజలు ఏవిధంగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పీడనకు గురౌతున్నారో వచ్చే సంచికలో తెలుసుకుందాం.

# మా ప్రభుత్వం వచ్చినా వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేయం

- మెరుగైనరీతిలో వారి వృత్తి ప్రమాణాలు పెంచుతాం
- వాలంటీర్లు కూడా బాధ్యతలకు అనుగుణంగా నడుచుకోవాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థని రద్దు చేస్తారని వైసీపీ విషప్రచారం చేస్తోందని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్లను తొలగించబోమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య స్పష్టం చేశారు. మెరుగైన రీతిలో వారివృత్తి ప్రమాణాలు పెంచుతామని గురువారం ఒక ప్రకటనలో వర్ల స్పష్టం చేశారు. అయితే వాలంటీర్ వ్యవస్థ ఇతరుల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూడటం సరైందికాదు. ఇంటింటికీ తిరిగి గృహస్తుల వ్యక్తిగత సమాచారం, ఇంట్లో ఎంతమందికి అక్రమ సంబంధాలు ఉన్నాయి, ఎన్ని కులాంతర వివాహాలు జరిగాయి, ఇంట్లో ఉన్న వారి వేలిముద్రలుతో సహా సమస్త సమాచారాన్ని సేకరిస్తున్నారట.. ఎందుకోసం సేకరిస్తున్నారు? ఆ సమాచారాన్ని ఎవరికి పంపిస్తున్నారు? రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ప్రకారం పౌరుల వ్యక్తిగత జీవితా ల్లోకి తొంగిచూసే హక్కు ఎవరికీలేదు. వాలంటీర్లు ఎందుకు తొంగిచూస్తున్నారు? హైదరాబాద్‌లో నానక్‌రామ్ గూడలో ఎఫ్.ఓ.ఏ సంస్థకు 700 మంది పనిచేస్తున్నది నిజమేనా? వాలంటీర్లు సేకరించిన సమాచారం పంపిస్తున్నది వారికేనా. హైదరబాద్ నానక్ రామ్ గూడలో ఉన్న ఎఫ్.ఓ.ఏ (ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీ) సంస్థ ఎవరిది? ఎఫ్.ఓ.ఏ సంస్థ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిదేనా... ఆయన ఎవరు? ఆయనకు వాలంటీర్లు ఈ సమాచారం అందిస్తున్నది నిజమేనా? మన రాష్ట్రంలో మన వాలంటీర్లు సేకరిస్తున్న వ్యక్తిగత సమాచారం, హైదరాబాద్ లోని నానక్ రామా గూడకు పంపుతున్నది నిజమేనా? ఎఫ్.ఓ.ఏ సంస్థ వాలంటీర్ల నుంచి సేకరించిన సమాచారాన్ని ఎవరికి ఇస్తున్నది.. రాష్ట్రంలోని వారికా.. పక్కరాష్ట్రంలో వారికా.. లేక విదేశీయులకా? అనుమతి లేకుండా పౌరుల వ్యక్తిగత సమాచారం సేకరించడం చట్టరీత్యా నేరమని వాలంటీర్లకు తెలుసా? ప్రభుత్వమే ఈనేరాన్ని చెయ్యమని చెప్తున్నదా? వాలంటీర్లు సేకరిస్తున్న వ్యక్తిగత సమాచారం అందచేతపై రాష్ట్ర చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి తక్షణమే ఒక ప్రకటన చేయాలి. వాలంటీర్లు కూడా ప్రభుత్వాన్ని గుడ్డిగా నమ్మటం తగదన్నారు. ఉద్యోగస్తుల్నికూడా జైలుకు పంపిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉందని వర్ల హితవు పలికారు.

# పంచాయతీల ఖాతాల్లో నిధులు దొంగిలించారు

- సీబీసీఐడీకి ఫిర్యాదు చేయనున్న పంచాయతీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం

అమరావతి (చైతన్యరథం): పంచాయతీల్లో దొంగలు పడి తమ ఖాతాల్లో నగదు నిల్వలు కాజేశారంటూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సీబీసీఐడీకి ఫిర్యాదు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు ఆధ్వర్యంలో సర్పంచుల సంఘం, పంచాయతీరాజ్ చాంబర్ ప్రతినిధుల బృందం శుక్రవారం ఉదయం 11గంటలకు రాష్ట్ర డీజీపీ కార్యాలయంలోని సీబీసీఐడీ అడిషనల్ డీజీపీని కలిసి రాష్ట్రంలోని 12,918 గ్రామపంచాయతీల్లోనూ దొంగలు పడ్డారు, రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోని మా సీఎఫ్ఎంఎస్ ఖాతాల్లో ఉండాల్సిన రూ. 8660 కోట్లను దొంగలించారు, ఇది సైబర్ నేరం కిందికి వస్తుంది కనుక కేసు నమోదు చేసి తగిన విచారణ జరిపించాలని కోరనున్నారు. మా సర్పంచుల నిధులు మాకు తిరిగి ఇప్పించి దోషులను కఠినంగా శిక్షించాల్సిందిగా విజ్ఞప్తి చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలుగువాడి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్





న్యూజెర్సీలో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు
ముఖ్య అతిధులుగా పాల్గొన్న కనకమేడల రవీంద్ర, టీడీ జనార్థన్, రఘురామ కృష్ణమరాజు, వేమూరి రవి కుమార్ తదితరులు

న్యూజెర్సీ (చైతన్యరథం): తెలుగు వాడి ఆత్మగౌరవం నినాదంతో పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్... దేశ రాజకీయాలపై చెరగని ముద్రవేశారని టీడీపీ రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలు, సంస్కరణల తో నేటికి, ఏనాటికీ మరువలేని పాలన అందించా రని కొనియాడారు. అమెరికాలోని న్యూజెర్సీలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్య నిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహన కృష్ణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారు ఎన్టీఆర్‌పై ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు టీ.డీ జనార్దన్, ఏపీఎన్నార్టీ (APNRT) మాజీ చైర్మన్ వేమూరి రవి కుమార్, పార్లమెంట్ సభ్యులు రఘు రామకృష్ణంరాజు, గుంటూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, పాతూరి నాగభూషణం, పలువురు ఎన్ ఆర్ఐలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా నేతలు మాట్లాడుతూ... నందమూరి తారక రామారావు మహానటుడిగా, మహానాయకుడిగా ఆయన సాధించిన విజయాలు, చేసిన సేవలు చిరస్మరణీయమని, ఎన్టీఆర్ సినిమాలోనే కాదు.. రాజకీయ రంగంలోనూ అగ్రగామిగా వెలుగొందార ని పేర్కొన్నారు. రాజకీయాల్లో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వివరించారు. నాడు ఎన్టీఆర్ పెట్టిన రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం నేడు ఆహార భద్రతగా మారిందన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కును కల్పించా రని.. జాతీయ రాజకీయాల్లో ఎన్టీఆర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తెలుగువారి ఆత్మగౌ రవాన్ని కాపాడేందుకు టీడీపీ కృషి చేస్తుంటే... వైసీపీ ప్రభుత్వం మాత్రం తమపై ఉన్న అవినీతి కేసుల నుంచి బయటపడేందుకు తెలుగువారి గౌర వాన్ని ఢిల్లీ పెద్దల ముందు తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్లలో అన్ని రంగాల్లో విఫలమైందని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక చర్యలను ఖండిస్తూ ఎన్టీ రామారావు స్ఫూర్తిగా వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ఎన్నారైలందరు నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెనిగళ్ల మోహన్ కుమార్, నల్లమల్ల రాధాకృష్ణ, వెనిగళ్ల వంశీ, ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు పాల్గొన్నారు.

### మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించిన వరాలు

# మహిళల భవిష్యత్‌కు బంగారు బాటలు

- ఈ పథకాలు కేవలం ట్రైలర్ మాత్రమే. అసలు సినిమా ముందుంది
- టీడీపీ పథకాలపై మహిళల్లో హర్షాతిరేకాలు
- దేశంలో టీడీపీ ఒక్కటే మహిళల్ని అభివృద్ధి పథంలో నడిపింది
- స్వర్గీయ ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించి దేశానికే ఆదర్శంగా నిలిచారు
- చంద్రబాబు డ్వాక్రాసంఘాలతో తెలుగుమహిళల శక్తిని ప్రపంచానికి చాటిచెప్పారు
- తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత



అమరావతి: మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్నిరంగాల్లో ముందుండాలని స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీ తరుపున అనేక చారిత్రాతక్మక నిర్ణయాలు తీసుకున్నారని, ఆస్తిలో మహిళలకు సమానహక్కు కల్పిస్తూ, ఆయన తీసుకున్న నిర్ణయం తరువాత దేశవ్యాప్తంగా అమలు చేయడం తెలుగుజాతికే గర్వకారణమని, ఆ మహనీయుని బాటలో నడిచిన చంద్రబాబనాయుడు తెలుగు మహిళల శక్తియుక్తుల్ని ప్రపంచమంతా కొనియాడేలా చేశారని తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆమె తెలుగుమహిళలతో కలిసి మహాశక్తి ఆడియోను విడుదల చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాటాడుతూ.. మహిళలను ప్రోత్సహించి, రాజకీయాల్లో వారు రాణించేలా చేస్తే దేశాన్నికూడా తీర్చిదిద్దగలరని నమ్మిన రాజకీయ పార్టీ తెలుగుదేశం ఒక్కటే. స్వర్గీయ ఎన్టీఆర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించారు. విద్యారంగంలో వారిని ఉన్నతస్థానంలో నిలిపేందుకు ప్రత్యేకంగా మహిళా విశ్వవిద్యాలయాలు నెలకొల్పారు. తిరుపతిలోని పద్మావతీ మహిళావిశ్వవిద్యాలయం నేటికీ మహిళావిద్యలో అగ్రస్థానంలో కొనసాగుతోందంటే దానికి ఎన్టీఆర్ ముందుచూపే కారణం. చంద్రబాబునాయుడు తెలుగుదేశంపార్టీ పగ్గాలు చేపట్టాక, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని సమాజంలో రాణించేందుకు డ్వాక్రాసంఘాలు ఏర్పాటు చేశారు. మహిళా విద్య కు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారు. ముఖ్యమంత్రి అయిన ప్రతిసారీ చంద్రబాబు మహిళలు, బాలికల కోసం అనేక ప్రత్యేకపథకాలు ప్రవేశపెట్టారు. ఇంటిపట్టాలు, భూమి పట్టాలు, రేషన్ కార్డుల వంటివాటిని మహిళల పేర్లతోనే అందించారు. చంద్రబాబు హయాంలో మహిళలకు అన్యాయం జరిగిందనే మాట ఎక్కడా వినపడలేదు. ఎక్కడైనా అనుకోకుండా ఏదైనా జరిగినా వెంటనే పోలీస్ శాఖను అప్రమత్తంచేసి నిందితుల్ని కఠినంగా శిక్షించిన సందర్భాలు అనేకం. దాచేపల్లిలో మహిళపై అత్యాచారంచేసిన నిందితుడిని పట్టుకునేందుకు చంద్రబాబు ఆరుప్రత్యేక బృందాలు ఏర్పాటుచేస్తే, తప్పుచేసిన వ్యక్తి భయంతో ఉరేసుకొని చనిపోయాడు. అదీ ఆడబిడ్డల రక్షణ విషయంలో చంద్రబాబు కల్పించిన భరోసా. అలాంటివన్నీ ఇప్పుడు కథలుగానే మిగిలిపోవడం బాధాకరం.

2019లో ఒక సైకో రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ రక్షణ ప్రశ్నార్థకంగా మారింది. అధికారంలోకి రావడానికి ఆడబిడ్డల తలలపై చేతులుపెట్టి, వారిని కల్లబొల్లి మాటలతో నమ్మించి, ముఖ్యమంత్రి అయ్యాక అవే చేతుల్ని మహిళల పాలిట భస్మాసురహస్తాలుగా మార్చారు కాలకేయుడి రాక్షస పాలనలో మహిళల జీవితాలు నరకప్రాయంగా మారాయి. ఓట్లేసిన మహిళల్ని దారుణంగా వంచించిన జగన్ రెడ్డి, నాలుగేళ్ల పాలనలో వారికి నరకం చూపారనే చెప్పాలి. మహిళలపై పూటకో అఘాయిత్యం, రోజుకో అత్యాచారం జరుగుతున్నా, వైసీపీ కామాంధులు వారి మానప్రాణాలు హరిస్తున్నా జగన్మోహన్ రెడ్డిలో కించిత్ కూడా చలనం లేదని అనిత విమర్శించారు.

### ఒక అన్నగా ముందుకొచ్చిన చంద్రబాబు

జగన్ దుర్మార్గపు పాలనలో అన్నివిధాలా నష్ట పోయి, కన్నీరింకిన కళ్లతో తమను ఆదుకునేది ఎవరా అని ఎదురుచూస్తున్న మహిళలకు ఒక అన్న గా, ఒక బిడ్డగా తానున్నానని చంద్రబాబునాయుడు ముందుకొచ్చారు.మహిళల్ని ఆదుకోవడానికి మహా శక్తి పేరుతో, తెలుగుదేశం మహానాడు వేదికపై గొప్ప పథకాలు ప్రకటించారు. ఆయన ప్రకటించిన పథకాలు కేవలం ట్రైలర్ మాత్రమే. అసలు సినిమా ముందుంది. టీడీపీ ప్రభుత్వం రాగానే మహిళాభి వృద్ధికి, వారి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు అధిక ప్రాధా న్యత ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. టీడీఎ అధినేత ప్రకటించిన మహాశక్తిపై ఎవరెన్ని కారు కూతలు కూసినా వారికి ఎలాచెప్పాలో అలానే సమాధానం చెబుతామని అనిత స్పష్టం చేశారు.

### మహిళాశక్తి పథకాలపై మహిళలందరిలో సంతోషం

మహాశక్తి పథకాలు వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టుగా నిలిచాయని, జగన్మోహన్ రెడ్డికి వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయని చాలామంది మహిళలు చెబుతున్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది ఆడబిడ్డలకు నెలకు రూ.1500 చొప్పున నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకే జమచేయడం. తల్లికి వందనం పేరుతో ప్రతి తల్లికి ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అందరికీ నెలకు రూ.15,000 చొప్పున అందించడం. దీపం పథకం కింద గతంలోనే చంద్రబాబు మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందించారు. దానిలో భాగంగా రేపు టీడీపీ ప్రభుత్వం రాగానే ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారు. అదేవిధంగా ప్రతి ఆడబిడ్డకు ఉచితబస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన ఉచిత మంచినీరు అందిస్తామని చంద్రబాబు చెప్పారని అనిత వెల్లడించారు.

### కోతలు, వాతలు లేకుండా సక్రమంగా పథకాలు అమలుచేస్తాం

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు ప్రకటించిన మహిళాశక్తి పథకాలు అర్హత ఉన్న ప్రతి మహిళకు అందుతాయి. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని మహిళలకు కూడా అందిస్తాం. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, మంత్రులు తానేటి వనిత, రోజా, ఇలా ఎవరైనా మహశక్తి పథకాలు పొందవచ్చు. జగన్ రెడ్డిలాగా నిబంధనల పేరుతో కోతలుపెట్టి, మహిళలకు అన్యాయం చేయబోము. మహిళలపై జరిగే అత్యాచారాలు, నేరాలు, ఘోరాలపై ఎవరు ప్రశ్నించినా ప్రభుత్వం, అధికారపార్టీ లోని మహిళలు బూతులు తిడుతున్నారు తప్ప, సాటి మహిళలకు న్యాయం చేయాలనే ఆలోచన చేయడంలేదని అనిత ఆవేదన వ్యక్తం చేశారు.

### మద్యంపై 25వేల కోట్ల రుణం తెచ్చి మహిళల్ని నడిరోడ్డుపై నిలబెట్టారు

పాదయాత్రలో, ఎన్నికల మేనిఫెస్టోలో మహిళ లకు ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కిన జగన్, మహిళల భద్రత, భవిష్యత్‌ను గాల్లో దీపంగా మార్చారు. అమ్మఒడి పేరుతో అమ్మల్ని, మద్యపాన నిషేధం అమలని చెప్పి, కల్తీ మద్యాన్ని రాష్ట్రంలో ఏరులై పారిస్తూ, మహిళల్ని కన్నీళ్లలో ముంచారు. చేయూత , డ్వాక్రా రుణమాఫీ వంటి వాటిని కాగితాలకే పరిమితం చేసి అబద్ధాలుగా మార్చారు. మద్యాన్ని రాష్ట్రంలో పూర్తిగా నిషేధిస్తా నని చెప్పిన జగన్, ముఖ్య మంత్రి అయ్యాక కల్తీ మద్యాన్ని అధికధరకు విక్రయిస్తూ, వీధికో మద్యం దుకాణం పెట్టి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు.

మద్యం అమ్మకాల కోసం ఉపాధ్యా యుల్ని కూడా వాడుకున్నారంటే జగన్మోహన్ రెడ్డి ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. మద్యం అమ్మకాలపై వచ్చే ఆదాయాన్ని 25 సంవత్సరాలు తాకట్టుపెట్టి 25వేలకోట్ల రుణం పొందిన జగన్మోహన్ రెడ్డిని ఏమనాలో ప్రజల విజ్ఞతకే వదిలేస్తున్నాను.

ముఖ్యమంత్రి తన అవినీతి, అక్రమార్జన కోసం కల్తీమద్యం అమ్ముతూ, ప్రతి మహిళని నడి రోడ్డుపై నిలబెట్టారనే చెప్పాలని అనిత విమర్శిం చారు. జగన్‌పాలనలో అంగన్ వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, ఏ.ఎన్.ఎంలు రోడ్డెక్కారు. వారి సమస్యలు, డిమాండ్లు పరిష్కరించాలని అడిగినం దుకు పోలీసులతో వారిని దారుణంగా హింసిస్తు న్నారు. మహిళల్ని నిరోధించడానికి మహిళా పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించే స్థితికి ముఖ్యమంత్రి వచ్చారంటే ఎంతదారుణ మైన పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయో అందరూ అర్థం చేసుకోవాలి. పర దాలు, పోలీసుల మాటున నక్కే జగన్, చివరకు మహిళల్ని చూసి భయపడే దుస్థితికి వచ్చారు. సొంతతల్లిని, చెల్లిని గెంటేసిన వ్యక్తి రాష్ట్రంలోని మహిళలకు న్యాయం చేసారను కోవడం అత్యాశేనని అనిత అన్నారు.

చైతన్యరథం

క్రమబద్ధీకరణ ముసుగులో

# పేదల భూములు హాంఫట్

- నాలుగేళ్లనుంచి అడ్డగోలుగా కొట్టేసిన వేల ఎకరాలు వైసీపీ భూబకాసురుల పరం చేయడానికే జగన్నాటకం
- పూర్తి వాస్తవాలతో తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి
- ఇళ్లపట్టాల పేరుతో పేదల సాగులోని అసైన్డ్ భూముల్ని పోలీసులతో కొట్టించి, బలవంతంగా ఎందుకు లాక్కున్నారు?
- పేదలకు భూములిచ్చే ఆలోచన జగన్ రెడ్డికి ఉంటే ఇలా చేస్తారా
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్



అమరావతి (చైతన్యరథం): పేదలకు మేలుచేస్తున్నామనే ముసుగులో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కొత్త దోపిడీకి తెరలేపిందని టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. తాజా కేబినెట్ సమావేశంలో అసైన్డ్ భూములు పేదలకు పంచడానికి తమ ప్రభుత్వం సిద్ధమైందని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి, ఎన్నికలకు 6, 7 నెలల ముందు నయా స్కామ్‌కు పథకరచన చేస్తున్నారన్నారు. పేదలకు భూములివ్వాలని, భూములపై వారికి హక్కులు కల్పించాలన్న గొప్ప ఆలోచన ముఖ్యమంత్రికి ఇప్పుడే ఎందుకొచ్చిందో కూడా ప్రజలు ఆలోచించాలన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నాలుగన్నర సంవత్సరాలు పేదల్ని గాలికి వదిలేసిన ముఖ్యమంత్రి, ఉన్నట్టుండి వారిపై ప్రేమ ఒలకబోస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అసైన్డ్ భూములపై జగన్ కన్ను ఎందుకు పడిందో, పేదలకు ఆ భూములపై హక్కులు కల్పించాలన్న నిర్ణయం ఆయన మదిలో ఎందుకు మెదిలిందో ప్రజలంతా ఆలోచించాలి. 2022, అక్టోబర్ 17న పత్రికల్లో అసైన్డ్‌కు తూట్లు అని ఒక కథనం వచ్చింది. అసైన్డ్ భూములపై గురి...పీవోటీ చట్టసవరణకు (బదలాయింపు నిరోధకచట్టం-1977) ఎత్తులు..గుట్టుగా రెవెన్యూ శాఖ ప్రతిపాదనలు..15 నుంచి 20ఏళ్ల కాలవ్యవధి టార్గెట్... నిరుపేదలకు లబ్ధి పేరిట పెద్ద డ్రామా.. చట్టం సవరిస్తే 600ఎకరాలకు పైగా ఒక నేతకే లబ్ధి..సవరణ కోసం కబ్జాదారుల ఎదురుచూపులు.. ఇదీ సదరు పత్రికా కథనంలోని సారాంశం. వీటన్నింటికి సమాధానమిస్తూ నిన్న కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుని కబ్జాదారుల ఎదురు చూపులకు భలే ముగింపు పలికారని పట్టాభి ఎద్దేవా చేశారు.

తమ ముఠానాయకుడు ఎప్పుడు అసైన్డ్ భూముల బదలాయింపు చట్టాన్ని సవరిస్తారు..ఎప్పుడెప్పుడు భూములు కొట్టేద్దామా అని ఎదురు చూస్తున్న వైసీపీ భూ బకాసురులకు జగన్ తియ్యని కబురు చెప్పారు. ఇక అధికారంలోకి రాబోమనే విషయం స్పష్టంగా తెలుస్తుండడంతో దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకుందాం అనే తీరున తనకు రావాల్సిన వాటాల లెక్కలు తేల్చుకొని, నిన్నటి కేబినెట్ సమావేశంలో అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణకు చట్టసవరణ చేశారు. చట్టసవరణకు సంబంధించి నిర్ణయం తీసుకోవడానికి ముఖ్యమంత్రి కమిటీ వేశారు. ఆ కమిటీకి అధ్యక్షుడిగా ధర్మాన ప్రసాదరావును నియమించారు. దొంగచేతికి తాళాలిచ్చినట్టు, భూకబ్జాదారుల్లో అగ్రస్థానంలో నిలిచిన వ్యక్తిని కమిటీ అధ్యక్షుడిని చేశారు. విశాఖపట్నం శివార్లలో మాజీ సైనికుల భూమిని కొల్లగొట్టింది మొదలు, అనేక భూఆక్రమణల ఆరోపణలు ధర్మానపై ఉన్నాయి. ఎవరైతే భూకబ్జాలకు పాల్పడతారో, అయన్నే అసైన్డ్ భూముల బదలాయింపు నిరోధక చట్టసవరణ కమిటీకి అధ్యక్షుడిని చేసినప్పుడే జగన్ ఈ వ్యవహారంలో ఎంత చిత్తశుద్ధితో పేదలకోసం పనిచేస్తున్నారో అర్థమైంది. మాజీ సైనికుల భూములు మింగిన ధర్మాన సిఫార్సుచేస్తే, ముఖ్యమంత్రి ఆమోదించడం భలేగా ఉందని పట్టాభి అన్నారు.

## కనిపించిన భూములన్నింటపై వైసీపీ గద్దలు వాలి తన్నుకుపోయాయి

గత రెండు, మూడుసంవత్సరాలుగా రాష్ట్రంలో ఎక్కడా దళిత, బడుగు, బలహీన వర్గాల భూముల్ని వైసీపీ భూబకాసురులు వదిలి పెట్టలేదు. మూడు జిల్లాల్లో 9,625 ఎకరాల అసైన్డ్ భూముల్ని కొనేశారని, పశ్చిమగోదావరిలో 8056ఎకరాలు, కోనసీమ జిల్లాలో 837, తూర్పుగోదావరి జిల్లాలో 732 ఎకరాలు నిషేధిత భూముల జాబితాలో ఉన్న భూములు చేతులు మారాయని జూన్ 24, 2023న పత్రికల్లో వచ్చింది. 22ఏ నుంచి తొలగించిన నిషేధితభూముల్ని కూడా వదల్లేదని 11 జిల్లాల్లో దాదాపుగా 2.16 లక్షల ఎకరాలు చెరబట్టారని ఏప్రిల్ 9, 2023న పత్రికల్లో రాశారని పట్టాభి చెప్పారు.

## వేల ఎకరాల భూముల్ని తనపార్టీ వారికి దోచిపెట్టడమే జగన్ లక్ష్యం

జగన్మోహన్ రెడ్డిని ఒకప్రశ్న అడుగుతున్నాం. పేదలకు ఇళ్లపట్టాల పేరుతో అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్నవారిని ఈడ్చి పడేసి, ఆ భూములు లాక్కున్నారు. పేదల సాగులో ఉన్న అసైన్డ్ భూములు లాక్కొని, పేదలకు ఇళ్లపట్టాలు పంచే బదులు, ఆ భూములపై హక్కుల్ని సాగు చేసుకుంటున్న వారికే ఎందుకు కల్పించలేదు? ఇదేనా జగన్ రెడ్డికి పేదలపై ఉన్నప్రేమ? పేదల భూములు లాక్కొని, వారిని పోలీసులతో చావగొట్టించినప్పుడు జగన్ కు పేదలు గుర్తురాలేదా? అధికారం కోల్పోయే సమయంలోనే పేదలు గుర్తొస్తారా? కబ్జాదారులకు పేదల భూము లు దోచిపెట్టడానికే జగన్ అసైన్డ్ భూములకు చట్టసవరణ పేరుతో నాటకాలు మొదలు పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా వేల ఎకరాల భూములకు విముక్తి అని పత్రికల్లో వచ్చింది. ఆ భూములన్నీ పేదవాడికి కాకుండా వైసీపీ వారికి కట్టబెట్టడమే జగన్ లక్ష్యం. నిజంగా జగన్ రెడ్డి పేదలకు భూములపై హక్కులు కల్పించేవారే అయితే, ఎన్నోఏళ్లనుంచి అసైన్డ్ భూములు సాగుచేసుకుంటూ బతుకుతున్నవారిని భయపెట్టి, ఇళ్లపట్టాల పేరుతో ఆ భూములు లాక్కుంటారా? తాడేపల్లిలో తనప్యాలెస్ సమీపంలో ఎన్నో ఏళ్లనుంచి ఉంటున్న పేదల గుడిసెల్ని కూల్చేస్తారా? భూములు తన పార్టీవారికి అప్పగిస్తే, వారు అవి అమ్మేసి వచ్చే ఎన్నికల్లో తనకోసం పని చేస్తారన్న దురాశ కూడా ముఖ్యమంత్రిలో ఉందని పట్టాభి అన్నారు.

## క్రమబద్ధీకరించే భూముల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలి

నిజంగా జగన్ రెడ్డికి పేదలకు భూములు పంచే ఆలోచన ఉంటే, ఏఏ జిల్లాలో ఏఏ భూముల్ని క్రమబద్ధీకరిస్తున్నారో, ఆ భూములు ఎవరి పేర్లతో ఉన్నాయనే పూర్తి సమాచారంతో (సర్వేనంబర్లతో సహా) తక్షణమే శ్వేతపత్రం విడుదలచేయాలి. ఫలానాజిల్లాలో ఫలానాభూమి ఫలానా పేదవాడికి ఇస్తున్నామని చెప్పి వివరాలు బయటపెట్టండి. మీరు బయటిపెట్టిన వివరాలు మేం కూడా పరిశీలించి, వాస్తవాలు తెలుసుకుంటాము. పేదలకు ఆసరాగా ఉన్న భూముల్ని వారినుంచి లాక్కొని, చట్టసవరణ ముసుగులో భవిష్యత్‌లో వారికి ఎక్కడా సెంటు భూమి లేకుండా చేయాలన్నదే జగన్ పన్నాగం. భూకబ్జాల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నవ్యక్తి నేత్రత్వంలో కమిటీలు వేస్తే, వాటికి విశ్వసనీయత ఉంటుందా? ప్రతిపక్ష పార్టీలతో కూడిన కమిటీ వేసి పేదలకు న్యాయం చేయాలన్న ఆలోచన ముఖ్యమంత్రి ఎందుకు చేయరు? భూముల వివరాలు బయటపెట్టినా, ప్రతిపక్ష పార్టీలతో కమిటీవేసినా ముఖ్యమంత్రి భూదోపిడీ బయటపడుతుంది కదా! అందుకే అయన ఆ సాహసం చేయరు. జగన్మోహన్ రెడ్డి ప్రతి ఆలోచన, ప్రతి స్కీమ్ వెనుక, అంతిమంగా జరిగేది దోపిడీనే అని ప్రజలంతా గ్రహించాలి. తాడేపల్లిప్యాలెస్‌లో కూర్చొని పేదల భూములు లాక్కుంటాము... మా వాళ్లకు కట్టబెట్టుకుంటామంటే టీడీపీ చూస్తూ ఊరుకోదు. పేదల భూముల్ని కాజేసి, వాటిని తన పార్టీకి చెందిన భూకబ్జాదారులకు ముఖ్యమంత్రి కట్టబెడితే, అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటారని పట్టాభి హెచ్చరించారు.

చైతన్యరథం

# వైసీపీని, జగన్‌ను వచ్చే ఎన్నికల్లో చావుదెబ్బ కొడతాం

> దళితుల్ని కిరాతకంగా చంపి, దూషిస్తున్న వారికి ముఖ్యమంత్రి అండగా నిలవడం దళితజాతిని అవమానించడమే > వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, కళ్లం హరికృష్ణారెడ్డి, పంచ్ ప్రభాకర్‌రెడ్డి దళితుల్ని దారుణంగా దూషిస్తున్నా ముఖ్యమంత్రిలో స్పందన లేదు > 2024 ఎన్నికల్లో వైసీపీ జెండాలు పట్టుకోకుండా దళితుల్లో చైతన్యం తెస్తాం > వాలంటీర్ వ్యవస్థ ద్వారా సేకరించిన ప్రజల వ్యక్తిగత వివరాలు అనామక ఏజెన్సీలకు ఇచ్చే అధికారం ముఖ్యమంత్రికి ఎవరిచ్చారు

**- టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేశ్ -**



అమరావతి (చైతన్యరథం): పోలీసుల సమక్షంలో, వారి భద్రత నడుమ హంతకులు సభలు పెట్టే దుస్థితి వచ్చిందని టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేశ్ అన్నారు. గతంలో దళిత యువకుల్ని కిరాతకంగా చంపడం, బెదిరించడం వంటి దారుణాలకు పాల్పడిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు, వైసీపీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, అతడి తమ్ముడొకరు రంపచోడవరం సమీపంలోని కూనవరంలో పోలీసు భద్రత మధ్య సభ నిర్వహించటం ఆక్షేపణీయమని రాజేశ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వైసీపీ ఎమెల్సీ అనంతబాబు గతంలో తనవద్ద డ్రైవర్‌గా పనిచేసిన దళిత యువకుడు సుబ్రహ్మణ్యాన్ని దారుణంగా చంపేసి, అతని శవాన్ని అతనింటివద్దే పడేసి, గర్భవతిగా ఉన్న మృతుడి భార్యను బెదిరించారు. అధికారపార్టీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, తన ఇసుక మాఫియాను ప్రశ్నించాడన్న అక్కసుతో వరప్రసాద్ అనే దళితయువకుడికి పోలీస్ స్టేషన్లో శిరోముండనం చేయించి, చావుబతుకుల్లో ఉన్న అతన్ని అతని తల్లివద్ద పడేశారు. జక్కంపూడి రాజా సోదరుడు ఇటీవలే వైసీపీలోని శెట్టిబలిజ వర్గానికి చెందిన రామకృష్ణ అనే యువకుడిని చంపేస్తానని బహిరంగంగానే బెదిరించాడు. ఇలాంటి ముగ్గురు కరుడుగట్టిన నేరస్తులతో పోలీసుల రక్షణలో సభలు పెట్టించడం ద్వారా ముఖ్యమంత్రి ఏం సంకేతాలు ఇస్తున్నారని రాజేష్ ప్రశ్నించారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన ధైర్యంతోనే సభలు పెట్టగలిగారు

దళితుల్ని చంపి, వారిని అవమానించినవారు బహిరంగ సభలు పెట్టడంపై రాష్ట్రవ్యాప్తంగా దళితవర్గం ఆగ్రహం వ్యక్తం చేసినా ముఖ్యమంత్రి పట్టించుకోలేదని రాజేష్ అన్నారు. జగన్ రెడ్డి అండతో సభలోనే వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దళిత సంఘాలు, నేతల్ని హెచ్చరించారు. నా సభను అడ్డుకునే అర్హత, దమ్ము, ధైర్యం రాష్ట్రంలో ఏ దళితుడికీ లేదని, అలా అడ్డుకుంటే వారు ఎక్కడా రాష్ట్రంలో సభలు, సమావేశాలు పెట్టుకోలేరని హెచ్చరించారు. పోలీసుల సమక్షంలో అనంతబాబు దళితులకు సవాల్ విసిరినా, జగన్మోహన్ రెడ్డి తన తమ్ముళ్లను వారించలేదు. ఇటీవలే కంతేరులో కళ్లం హరికృష్ణారెడ్డి అనే వైసీపీ కార్యకర్త దళితుల్ని చావ చితగ్గొట్టాడు. అప్పటికీ అతని కసి చల్లారక, కొట్టినవారిపైనే పోలీసులతో తప్పుడు కేసులు పెట్టించాడు. దళితులకు జరిగిన అన్యాయంపై కొన్ని పార్టీల నేతలు కంతేరు వెళ్లి బాధితుల్ని పరామర్శించి, వారితో హరికృష్ణారెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టించారు. దాంతో జగన్ రెడ్డి మరో తమ్ముడు, అమెరికాలో ఉండే పంచ్ ప్రభాకర్ రెడ్డికి కోపమొచ్చింది. హరికృష్ణారెడ్డిపై కేసు పెట్టించే దమ్ము, ధైర్యం వచ్చాయా అంటూ.. కంతేరు దళితులకు అండగా నిలిచిన దళిత నేతలతో పాటు, యావత్ దళితజాతినే నానా ఛండాలంగా దూషించాడు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని, దళితుల పుట్టుకను నిర్భయంగా దూషించాడు. అయినా కూడా వైసీపీ ప్రభుత్వంలోని దళితులు గానీ, సీఎం జగన్ గానీ అతన్ని వారించలేదు. గతంలో చంద్రబాబు అనని మాటల్ని అన్నట్టు ప్రచారంచేసి, దళితుల్ని రెచ్చగొట్టి, వారిఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి, నేడు తన పార్టీ వారితో దళితుల్ని హత్య చేయించడం, అత్యాచారాలు, వేధింపులు, దాడులకు పాల్పడేలా వారిని ప్రోత్సహించడం చేస్తున్నారు.

## వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు రాకుండా చేస్తాం

కూనవరంసభలో అనంతబాబు దళితుల్ని ఉద్దేశించి చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నామని రాజేష్ అన్నారు. దళితుల్ని చంపి, వారిని దూషిస్తూ ఎగిరెగిరిపడుతున్న అనంతబాబులాంటి వైసీపీ నేతలు ఎవరికీ వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాకుండా చేస్తామని హెచ్చరించారు. నేనే దళిత యువకుడిని చంపానని ఒప్పుకున్న ఒక నేరస్తుడు, పోలీసుల రక్షణలో పబ్లిగ్గా దళితుల్ని తూలనాడి సవాల్ విసిరితే, రాష్ట్రంలోని కోటి మంది దళితులు చూస్తూ ఊరుకోవాలా? అనంతబాబు బహిరంగంగానే మా ధైర్యం, మా అండ జగనన్నే అంటున్నారు. ఆ ధైర్యం వల్లే అనంతబాబు, జక్కంపూడి రాజా, హరికృష్ణా రెడ్డి, పంచ్ ప్రభాకర్ రెడ్డి లాంటివాళ్లు దళితుల్ని ధైర్యంగా దూషిస్తూ, కాలర్ ఎగరేసుకొని తిరగ గలుగుతున్నారు. తన తమ్ముళ్లైన అనంతబాబు, ప్రభాకర్ రెడ్డి, జక్కంపూడి రాజాలాంటి వాళ్ల నిర్వాకాలతో జగన్ రెడ్డికే నష్టం జరుగుతోంది. అలాంటి వారిని కాపాడుతూ, తన గొయ్యి తానే తీసుకుంటు న్నారు. దళితులపై జరిగే దారుణాల్ని, అరాచకాల్ని ప్రపంచానికి తెలియకుండాచేయడానికే జగన్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారు. దానిలో భాగంగానే వాలంటీర్లను జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఏదో అన్నారని దుష్ప్రచారం చేస్తున్నార న్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ అది అన్నారు.. ఇది అన్నారని దుర్మార్గంగా విష ప్రచారంచేస్తున్న జగన్ రెడ్డికి, గతంలో ఆయన చేసిన నీతిమాలిన ప్రచారం గుర్తులేదా అని ప్రశ్నించారు.

## వాలంటీర్లతో సేకరించిన ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని, ఎవరికి అందిస్తున్నారు?

సేవామిత్ర యాప్ చంద్రబాబు ప్రవేశపెట్టారని, దానిలో ఓటర్ ఐడీ, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ నంబర్ లాంటివాటిని నమోదుచేస్తున్నారని, దానివల్ల ప్రజల స్వేచ్ఛ, గోప్యతకు భంగం కలుగుతోందని వచ్చీరాని ఇంగ్లీషులో గతంలో జగన్ గగ్గోలు పెట్టారు... మరిప్పుడు ఆయన చేస్తున్నదేమిటని రాజేష్ ప్రశ్నించారు. ఆనాడు చంద్రబాబు సంక్షేమ పథకాల అమలు కోసం అర్హుల్ని గుర్తించడానికి ప్రజల వివరాలు సేకరిస్తే, నేడు జగన్ రెడ్డి తన కక్ష సాధింపులు, కుట్రలు, దుర్మార్గాల కోసం వాలంటీర్లను వినియోగించి, ప్రతి ఇంటి వివరాల్ని ఎందుకు సేకరిస్తున్నారు. నెలలో నాలుగుసార్లు వాలంటీర్లు ప్రజల వేలిముద్రలు, వారి ఫోటోలు ఎందుకు తీసుకుంటున్నారు? అమాయకులైన నిరుద్యోగయువతను వాలంటీర్లుగా నియమించి , వారికి ముష్టి 5వేల జీతమిస్తూ, వారిద్వారా సేకరించిన సమాచారాన్ని ఏంచేస్తున్నారో , ప్రజల డేటాను ఎక్కడ దాచారో చెప్పాలని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. దానిపై ఆయన్ని అనరాని మాటలంటారా? వాలంటీర్లను అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి వైసీపీనేత వరకు చేసే దారుణాలు ప్రజలకు తెలియవనుకుంటున్నారా? ప్రజలకు సంబంధించిన డేటా సంఘ విద్రోహశక్తులకు చేరితే జరిగే అనర్థాలు, దారుణాలు మాటల్లో చెప్పలేం. ఫీల్డ్ ఆపరేషన్స్ ఏజెన్సీ అనేసంస్థకు ప్రజల డేటా ఇచ్చే అధికారం ముఖ్యమంత్రికి ఎవరిచ్చారు? సదరుసంస్థ నిర్వాహకుడైన రవీంద్రరెడ్డికి, ముఖ్యమంత్రికి ఉన్న సంబంధం ఏమిటి? వేరే రాష్ట్రాల్లో వాలంటీర్ వ్యవస్థ లేకపోయినా, అక్కడ జరిగే నేరాలు, ఘోరాలకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటోంది. కానీ 2.50 లక్షల మంది వాలంటీర్లు ఉండి, వారిద్వారా సేకరించిని ఇంటింటి సమాచారం ప్రభుత్వం వద్ద ఉండి కూడా రాష్ట్రంలో నేరాలు-ఘోరాలు ముఖ్యంగా ఆడబిడ్డలపై అఘాయిత్యాలు ఎందుకు జరుగుతున్నాయో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని రాజేష్ డిమాండ్ చేశారు.

## 2024 ఎన్నికల్లో వైసీపీ జెండా పట్టుకోకుండా దళితుల్లో చైతన్యం తెస్తాం

జగన్మోహన్ రెడ్డి ముమ్మాటికీ దళితద్రోహినని రాజేష్ అన్నారు. చంద్రబాబు దళితుల కోసం ప్రత్యేకంగా 27 పథకాలు అమలుచేస్తే, జగన్ వాటిని రద్దుచేశారు. ఎస్సీ కార్పొరేషన్‌ను తుంగలో తొక్కాడు. దళిత విద్యార్థులకు చంద్రబాబు ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, దళిత యువతకోసం తీసుకొచ్చిన విదేశీవిద్యను రద్దుచేశారు. నాలుగన్నరేళ్లలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకుండా, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకుండా దళిత, బీసీ యువతను నిరుద్యోగులుగా మిగిల్చారు. భూమి కొనుగోలు పథకంతో చంద్రబాబు భూమిలేని దళితులకు భూములు కొనిస్తే, జగన్ వచ్చాక ఇళ్లపట్టాల పేరుతో 11వేల ఎకరాలు లాక్కొని, వారిని రోడ్డున పడేశారు. దళితజాతికి ఇంత అన్యాయం చేసిన జగన్ రెడ్డి మీ బిడ్డలకు మేనమామనని చెప్పి దళితుల్ని వంచించారు. 2024 ఎన్నికల్లో ఏ దళిత కాలనీలో కూడా వైసీపీ జెండా ఎగరకుండా చేస్తాం. వైసీపీ జెండా పట్టుకోవాలంటే సిగ్గుపడేలా దళితుల్లో చైతన్యం తీసుకొస్తామని రాజేశ్ స్పష్టంచేశారు.

# వలంటీర్లు ఎవరు? వారికున్న చట్ట బద్ధత ఏమిటి?

సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడం ప్రభుత్వాధికారుల విధి. దానిని వలంటీర్లకు ఎలా అప్పగిస్తారని ఉన్నత న్యాయ స్థానం ప్రశ్నించింది. పథకాలకు అర్హులను నిర్ణయించే అధికారం వలంటీర్లకు ఎక్కడిది అని ప్రశ్నించింది. లబ్ధి దారుల ఎంపికకు ప్రభుత్వ శాఖలు, అధికారులు ఉన్నప్పుడు వలంటీర్లను ఎందుకు వినియోగిస్తున్నారు? అసలు ఈ వలంటీ ర్లు ఎవరు? వాళ్లకు సర్వీస్ నిబంధనలు లేవు. ఆ వ్యవస్థకు వున్నచట్టబద్దత ఏమిటి? అని ప్రశ్నించడం. ప్రభుత్వ యంత్రాంగం పనిలోకి వారెలా జొరబడతారు అని న్యాయస్థానం ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వ ఉద్యోగులు తమ భాధ్యతను సరిగా నిర్వర్తించలేదని భావిస్తున్నారా? గత ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చెయ్యలేదా? లబ్ధిదారులను ప్రభుత్వ అధికారులు గుర్తించలేదా? సంక్షేమ పథకాలు అమలు చెయ్యడం ఇదేమి మొదటిసారి కాదని ప్రశ్నల వర్షం కురిపించింది న్యాయస్థానం. రాష్ట్ర ప్రజలపై నిరంతరం అధికారిక నిఘా కొనసాగుతుంది. జగన్ ప్రభుత్వం నియమించిన 2.61లక్షల మంది గూడచారులు ప్రజల కదలికలను డేగ కళ్ళతో కనిపెడుతున్నారు. వలంటీర్లు పేరుకే ప్రభుత్వం నియమించిన స్వచ్ఛంద సేవకులు. నిజానికి ఆ ముసుగులో పని చేస్తున్న అధికార పార్టీ వేగులు. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకొంటూ వారి వివరాలను అధికారపార్టీకి అందిస్తున్న అసలైన వైసీపీ కార్యకర్తలు. జగన్ తన రాజకీయ కోసం ఏర్పాటు చేసుకొన్న వ్యవస్థ వలంటీర్లు. ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడుతుంది. ఇది ప్రజాస్వామ్యానికి పెనుసవాలుగా మారింది. వాలంటీర్లను పార్టీ కార్యక్రమాలకు యథేచ్ఛగా వాడుకొంటున్నారు అధికారపార్టీ నేతలు. ప్రజల కష్టార్జితాన్ని పన్నుల రూపంలో ప్రభుత్వానికి కడుతుంటే అందులో ఏడాదికి రూ.1,900 కోట్లను పరోక్షంగా పార్టీ సేవలకు ఖర్చు పెడుతున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశామని చెబుతూ వారిని పార్టీ తరపున సర్వేలకు, ముఖ్యమంత్రి సభలకు జనాన్ని తరలించడానికి ఉపయోగించుకొంటున్నారు. వలంటీర్లు వైసీపీకికి ప్రవేటు సైన్యంగా వ్యవహరిస్తూ తమ జన్మను సార్ధకం చేసుకొంటున్నారు. కొందరు వలంటీర్లు అధికారపార్టీ నేతల ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లొంగకుండా వారి భాధ్యతను సక్రమంగానే నిర్వహిస్తున్నారు. ఇటువంటి వారిని ఎవరు తప్పుపట్టరు. కానీ కొందరు మాత్రం.. సభ్యత మరచి అరాచకానికి, అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు చేర్చడం కోసం అంటూ నియమించిన వలంటీర్లను జగన్ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగిస్తుంది. వైసీపీ కార్యకర్తలే వలంటీర్లుగా దరకాస్తు చేసుకో వాలని, వాళ్ళ ఎంపిక బాధ్యత పార్టీ చూసుకొం టుందని అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులకే ఎంపీ విజయసాయిరెడ్డి ప్రకటించారు. వలం టీర్లు వైసీపీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలు అని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. వైసీపీ ఘన విజయానికి వలంటీర్లు కృషిచేయాలని మంత్రి ఆదిమూలపు సురేష్ పదే పదే కోరుతున్నారు. వలంటీర్ల పదవులు మన కార్యకర్తలకే ఇచ్చామని మరో మంత్రి వనిత అన్నారు. దీనిని బట్టి వారు చేస్తున్న సేవ ఎవరికో అర్ధం అవుతుంది. వైసీపీకి కళ్ళు, చెవులు వాలంటీర్లే అనేది నగ్న సత్యం. రాష్ట్ర ప్రజల ప్రతి కదలికపై నిరంతరం నిఘాపెట్టింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. ప్రజల ప్రతి అడుగును ఎప్పటి కప్పుడు అధికార పార్టీకి చేరవేస్తున్నారు వలంటీర్ల ముసుగులో ఉన్న వైసీపీ కార్యకర్తలు. జగన్‌రెడ్డి నియమించుకున్న సేవకులు ప్రజల సొమ్మునే జీతాలుగా తీసుకొంటూ ప్రజల వివరాలు అధికారపార్టీకి అందిస్తున్నారు. వలంటీర్ వ్యవస్థను తమ వశం చేసుకొని తన రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చడానికి రాళ్లెత్తే కూలీలుగా మార్చారు. అధికారపార్టీకి అనుకూలంగా ఓటు వేసే విధంగా ప్రజలను ప్రభావితం చేస్తున్నారు. జగన్‌రెడ్డి తన రాజకీయ ప్రయోజనాలకోసం పెంచి పోషిస్తున్న ఈ వలంటీర్ల వ్యవస్థ ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి కూడా చొరబడుతుంది. వాసికెక్కిన వలంటీర్లు జనం మీద నిరంతరం నిఘావేస్తున్నారు. పాన్ కార్డుల వంటి సున్నిత వివరాలను సేకరిస్తున్నారు. గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది వలంటీర్లను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎంప్లాయిమెంట్ సర్వేలో వారికి కేటాయించిన కుటుంబాల్లో అక్షరాస్యులు ఎంత మంది వున్నారు? వృత్తిరీత్యా ఎక్కడ వుంటారు? ఓటు నమోదు చేసుకున్నారా? ఏ రాజకీయ పార్టీ అంటే మీకు ఇష్టం? మీ ఆయనకు ఎందరు భార్యలు? పాతకేసులు ఏమైనా ఉన్నాయా? బహుళ లైంగిక సంభందాలు కొనసాగిస్తున్నారా? వంటి వివరాలు సేకరిస్తున్నారు. ప్రజల సమాచారాన్ని ప్రభుత్వ యాప్‌లలో నమోదు చేసే అధికారం వలంటీర్లకు ఎవరిచ్చారని, వ్యక్తిగత గోప్యత పరిస్థితి ఏమిటని హైకోర్టు నిలదీసింది. కావునా వలంటీర్లు సేవ చేస్తున్నది ప్రజలకు కాదు. వైసీపీకి సేవ చేస్తున్నారు. ఎన్నికలు ఏవైనా వాలంటీర్లు అధికారపార్టీ నాయకుల తరపున ప్రచారం దగ్గర నుండి, ఓటర్లకు డబ్బులు పంపిణీ వరకు వారే చక్కబెడుతున్నట్లు సమాచారం. గ్రామ స్థాయిలో వాలంటీర్లకు ఉన్న అధికారం సర్పంచులకు కూడా లేదని, గ్రామాల్లో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు వాపోతున్నారు. వలంటీర్లు అనే సమాంతర ప్రభుత్వ వ్యవస్థను సృష్టించి స్వీయ కార్యాలను చక్క బెట్టుకొంటున్నది జగన్ ప్రభుత్వం. వలంటీర్లు విపక్షాల ఓట్లను తొలగిస్తూ, అధికార పార్టీకి అనుకూలమైన వారివి దొంగ ఓట్లు చేర్పిస్తున్నారు. ఓటర్ల జాబితాలో వైసీపీ వాళ్ళను చేర్చడం... ఇతర పార్టీల వారి ఓట్లను జాబితా నుంచి ఏదొక కారణంచే తొలగించడమే వారి లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఒక పక్కన వాలంటీర్లు ఎన్నికల కమిషన్‌లో భాగం కాదని, ఎన్నికల ప్రక్రియలో వారు జోక్యం చేసుకుంటే చర్యలు తీసుకొంటామని ఎన్నికల కమీషనర్ హెచ్చరించినా. వాలంటీర్లు ఆ పక్రియను కొనసాగిస్తూనే ఉన్నారు. అంతే కాదు సంక్షేమ పథకాలన్నీ జగన్‌రెడ్డి ఇస్తున్నారని, మళ్ళీ జగన్ సీయం అయితేనే పథకాలు అమలు అవుతాయని, ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. మరికొన్ని చోట్ల జగన్ గెలవకపోతే ఇళ్లు, ఇళ్ల స్థలాలు రద్దు చేస్తారని లబ్ధిదారులను బెదిరిస్తున్నారు. ప్రభుత్వ ఖర్చుతో పార్టీ జెండాలు మోయిస్తూ వారిని తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకొంటూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు. ఇప్పుడు వలంటీర్లే కాకుండా రానున్న ఎన్నికల్లో వాడుకోవడానికి కొత్తగా గృహ సారధులను నియమించుకొన్నారు. గృహ సారధులను రాజకీయ ప్రయోజనాల కోసమే నియమించుకొన్నారు. రానున్న ఎన్నికల్లో వీరి ద్వారా పెద్దఎత్తున నగదు పంపిణీ చేయించి ఎన్నికల్లో లబ్ధి పొందాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇంత అప్రజాస్వామిక విధానం ఏ రాష్ట్రంలోనూ లేదు. ప్రజా స్వామ్యబద్ధంగా సాగాల్సిన ఎన్నికల ప్రక్రియను కబ్జా చేసేలా నానావిధ అక్రమాలకు తెగబడుతు న్నారు. వలంటీర్లు ప్రజాధనాన్ని జీతాలు తీసుకొంటూ పాలక పక్షానికి ఊడిగం చేస్తున్నారు. ఏ విధంగా అయినా తిరిగి అధికారంలోకి రావాలన్నది సియం జగన్మోహన్ రెడ్డి ఏకైక లక్ష్యం. కావునా రాష్ట్రంలో వలంటీర్లు చేస్తున్న సేవ ఏమిటో? ఆ సేవ ఎవరికి చేస్తున్నారో? రాష్ట్రంలో ఉన్నది ప్రజాస్వామ్యమో? జగన్‌రెడ్డి స్వామ్యమో ప్రజలే అర్థం చేసుకోవాలి. కావునా వలంటీర్లు ఇప్పటికైనా అనాగరిక, అరాచక, పనికిమాలిన పనులకు స్వస్తి పలికి ప్రజలకు సేవ చెయ్యడంపై దృష్టి పెట్టి, రాజకీయాలకు దూరంగా ఉంటే మంచిది.




## మార్పు కోసం మన టీడీపీ యాప్

**- కార్యకర్తల డిజిటల్ అస్త్రం -**

**అమరావతి (చైతన్యరథం):** మీరు మన నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారితో పార్టీతో నేరుగా అనుసంధానం కావడానికి టీడీపీ ఈ ప్రత్యేకమైన 'మన టీడీపీ' యాప్‌ని ఇప్పుడే ఉపయోగించండి. మీ గళం మన రాష్ట్ర భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మీరు ఈ యాప్‌ని ఉపయోగించి మీ సలహాలు, సూచనలను మన అధినేతతో పంచుకోవచ్చు. యాప్ వినియోగంపై ఎలాంటి సందేహాలున్న వెంటనే 8886629888 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వండి. మెరుగైన ఆంధ్రప్రదేశ్ కోసం ఇది మనందరి బాధ్యత. మన టీడీపీ యాప్‌ను ఈ క్రింద ఇచ్చిన లింక్ ద్వారా నేరుగా డౌన్‌లోడ్ చేసుకోగలరు.

పత్రికా సమావేశాలు

చైతన్యరథం

# పరిహాసంగా బీమా పరిహారం

## అర్హులైన రైతులకు అన్యాయం - ఎకరా టమాటాకు రూ. 124 ఇస్తారా

పంటలబీమా సొమ్ముని వైసీపీ వారికి జగన్ దోచిపెడుతున్నారు

అనంతపురం జిల్లా రైతులకు చిల్లర ఇవ్వడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక విమానంలో రావడం సిగ్గుచేటు

ముఖ్యమంత్రి ఇచ్చిన చిల్లర ఆయన సహాయనిధికే జమ

ఖరీఫ్‌లో పంటలబీమా కట్టకుండా రైతుల నోట్లో మట్టికొట్టిన జగన్ రెడ్డి రబీలో కూడా రూపాయి కట్టలేదని కేంద్రప్రభుత్వ వెబ్ సైట్లోని వివరాలతో తేలిపోయింది

బీమా సొమ్ముకట్టామని అబద్ధాలు చెప్పకుండా ఎంత సొమ్ము...ఏపి పంటలకు ఎప్పుడు కట్టారనే వివరాలు తక్షణమే బయటపెట్టాలి

- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు కాలవ శ్రీనివాసులు -



**అమరావతి (చైతన్యరథం):** పంటలు నష్టపోతున్న రైతులకు ఇచ్చే పంట నష్టపరిహారాన్ని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పరిహాసంగా మార్చిందని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. జాతీయ పంటలబీమా పథకం, ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన సహా కేంద్రం అమలుచేసే పంటలబీమా పథకాలు రైతులకు కొంతలో కొంత ఊరటనిస్తే, జగన్మోహన్ రెడ్డి వచ్చాక వాటితో ఉపయోగలేదని వైఎస్సార్ పంటల బీమాతో రైతుల్ని ఆదుకుంటానని మాయమాటలు చెప్పి నాలుగేళ్లుగా అన్నదాతల్ని వంచిస్తున్నారన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రూ.32వేల పంటలబీమా ఉంటే, పరిహారంగా రూ.25వేలనుంచి రూ.39వేలు రావాలి. కానీ జగన్ ఇచ్చింది ఎకరాకు 120 రూపాయలు. ఈ చిల్లర ఇవ్వడానికి ముఖ్యమంత్రి ప్రత్యేకవిమానం, హెలికాప్టర్లో అనంతపురం రావడం సిగ్గుచేటన్నారు.

అసలే ఆర్థికంగా చితికిపోయి కష్టాల్లోఉన్న రైతులతో వైఎస్సార్ పంటలబీమా పేరుతో జగన్ ప్రభుత్వం ఆటలాడుకుం టోంది. రాయదుర్గం నియోజకవర్గంలోని డీ హీరేహాళ్ మండలం, హులికల్ గ్రామంలో మొత్తం 20 మందికి వైఎస్సార్ పంటలబీమా కింద రూ. 3,120పరిహారం అందింది. వారంతా టమాటా సాగుచేసిన రైతులు. టమాటా సాగుకి, హెక్టారుకి 80వేల రూపాయల పంటలబీమా వర్తింపచేస్తున్నామని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. హెక్టారుకి 80వేలంటే, ఎకరాకు రూ.32వేల చొప్పున పంటకు బీమా కల్పించారు. ఎకరాకు రూ.32వేల పంటలబీమా ఉంటే, పరిహారంగా ఎంత రావాలి .. కనీసం తక్కువలో తక్కువగా రూ.25వేల నుంచి రూ.30వేల వరకు రావాలి. కానీ రాయదుర్గం నియోజకవర్గంలోని హీరేహాళ్ మండలంలో ఎకరాకు రూ.120 పరిహారం అందించారు. అలానే బొమ్మనహాళ్ మండలంలో టమాటాసాగుచేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.214 పరిహారం అందించారు. ఇంత తక్కువగా చెత్తపరిహారం అందించినందుకు నిజంగా ప్రభుత్వ సిగ్గుపడాలి. పంటలునష్టపోయి, అప్పులపాలై, ఏంచేయాలో దిక్కుతోచనిస్థితిలో చనిపోదామనుకునే రైతులకు ప్రభుత్వం ఇచ్చే పరిహారం సొమ్ముతో పురుగులమందు కూడా రాదు. (ప్రభుత్వమిచ్చిన పరిహారాన్ని తప్పుపడుతున్నాం తప్ప, రైతుల్ని కించపరచడంలేదని కాలవ వివరణ ఇచ్చారు) ఈ మాత్రం సొమ్ము ఇవ్వడానికి మొన్న జగన్మోహన్ రెడ్డి విజయవాడ నుంచి పుట్టపర్తికి ప్రత్యేక విమానంలో వచ్చారు. అక్కడినుంచి కల్యాణదుర్గానికి హెలికాప్టర్లో వెళ్లారని కాలవ ఎద్దేవా చేశారు.

### ముఖ్యమంత్రి ఇచ్చిన చిల్లర పరిహారం తిరిగి ఆయన సహాయనిధికే

ముఖ్యమంత్రి ఇచ్చిన పంటనష్టం పరిహారంపై రైతులు తీవ్రఆగ్రహంతో ఉన్నారు. జగన్ తమకు ఇచ్చిన అత్తెసరు పరిహారం సొమ్ముని తిరిగి ముఖ్యమంత్రి ముఖానే కొట్టమని, సీఎం రిలీఫ్ ఫండ్ కు జమ చేయమని చెప్పి, ప్రభుత్వమిచ్చిన డీడీలను తిరిగి నాకు ఇచ్చారు. జోగులప్ప అనే రైతు 94రూపాయలు, పోలిరెడ్డి 23 రూపాయలు, వశికేరప్ప అనే రైతు 61రూపాయలు, టీ.గంగాధరప్ప అనేరైతు 184 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధికి జమచేయమని ప్రభుత్వమిచ్చిన డీడీలను నాకు ఇచ్చారు. ఇదే నా జగన్మోహన్ రెడ్డి రైతులకు చేస్తున్న న్యాయం? వైఎస్సార్ పేరుపెట్టి, దరిద్రపు గొట్టు పరిహారం రైతులకు ఇస్తే ఆయన ఆత్మ క్షోభించదా జగన్‌రెడ్డీ? ఇలాంటి చెత్తపరిహారం ఇవ్వడానికి ముఖ్యమంత్రి పనిగట్టుకొని మరీ అనంతపురం జిల్లాకు ప్రత్యేక విమానంలో, హెలికాప్టర్లో రావాల్సిన అవసరం ఉందా? పనికిమాలిన పథకాలుపెట్టి, అసలైన పథకాల లబ్ధి అర్హులకు అందకుండా చేస్తున్న చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారు. కేంద్రప్రభుత్వమిచ్చే పంటల బీమాతో సంబంధం లేదు.. మేమే గొప్పగా వైఎస్సార్ పంటలబీమా అమలు చేస్తామని చెప్పిన జగన్, రెండేళ్లపాటు రైతులకు చిల్లరఇచ్చి చేతులు దులుపుకున్నారు. తన నిర్వాకంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో మరలా ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజనలో చేరుతున్నట్లు చెప్పారని కాలవ విమర్శించారు.

### అసెంబ్లీలో చెప్పిందే చేయలేదు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తారా?

ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజనతోపాటు, వైఎస్సార్ పంటలబీమా కింద కూడా రైతులకు పరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన కింద దిగుబడి ఆధారిత పంటల ఉత్పత్తిని పరిగణనలోకి తీసుకుంటామని, వాతావరణ ఆధారిత బీమాను వైఎస్సార్ పంటలబీమా కింద అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత సంవత్సరం 5లక్షల ఎకరాల్లో వేరుశనగ పంటను రైతులు నష్టపోతే, జగన్ వైఎస్సార్ వాతావరణ బీమా కింద 82,089మంది రైతులకు రూ.65.60కోట్ల పరిహారం ఇచ్చారు. ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన కింద అనంతపురం జిల్లాలోని పత్తి రైతులకు దిగుబడి ఆధారిత పంటలబీమా కింద 21,259 మంది రైతులకు రూ.43.52 కోట్ల పరిహారం వచ్చింది. జగన్మోహన్ రెడ్డి వేరుశనగ రైతులకు ఇచ్చినదానితో పోలిస్తే ప్రధాన మంత్రి ఫసల్ బీమాయోజన కింద పత్తి రైతులకు కేంద్రమే తగు న్యాయం చేసింది. వాస్తవంగా వేరుశనగ రైతులకు 1000 కోట్లవరకు పంటనష్టం పరిహారం రావాలి. తనది రైతు ప్రభుత్వమని, తాను రైతుల్ని ఉద్ధరిస్తున్నానని చెప్పుకుంటున్న జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చిన తొలిఏడాదే 2018ఖరీఫ్‌లో పంటలునష్టపోయిన రైతులకు ఇవ్వాల్సిన రూ.1800కోట్లు ఎగ్గొట్టారు. నాలుగేళ్లు దాటినా వారికి రూపాయి ఇవ్వలేదు. అసెంబ్లీలో సాక్షిగా 2019 జూలై 8న జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, 2018-19 ఖరీఫ్ లో పంటలు నష్టపోయిన వ్యవసాయ, ఉద్యాన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ నిమిత్తం రూ.1838.24 కోట్లను విడుదల చేస్తున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రి అలాచెప్పి నాలుగేళ్లు అయ్యింది. ఇంతవరకూ రూపాయి ఇవ్వలేదు. అసెంబ్లీలో చెప్పినదాన్నే నెరవేర్చని జగన్మోహన్ రెడ్డి, ఎన్నికల హామీలు నెరువేరుస్తారా? ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలే చెత్తబుట్ట పాలైతే, లక్షలాది రైతులు తమగోడు ఎవరికి చెప్పుకోవాలి? జగన్ ఇస్తానన్న రూ.1800కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ సొమ్ములో ఒక్క అనంతపురం జిల్లాకే రూ.900కోట్ల పరిహారం రావాల్సి ఉంది. రైతు వ్యతిరేకి ప్రభుత్వంలో అన్నదాతలు అప్పులబాధలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. బలవన్మరణాలకు పాల్పడిన రైతు కుటుంబాల్లో పదోవంతు కుటుంబాలకు కూడా జగన్ రూపాయి సాయం చేయలేదని కాలవ విమర్శించారు.

### ఏపి పంటలకు ఎప్పుడు బీమా కట్టారనే వివరాలు తక్షణమే బయటపెట్టాలి

గోదావరి జిల్లాల్లో అకాల వర్షాలకు వరిపైరు దెబ్బతిని, రైతులు తీవ్రంగా నష్టపోయారు. చంద్రబాబు వారివద్దకు వెళ్లేవరకు ప్రభుత్వం తడిచిన, రంగుమారిన ధాన్యం కొనకుండా కుంటిసాకులు చెప్పింది. ఖరీఫ్‌లో సాగుచేసిన వేలకోట్ల విలువైన వరిపైరు నేలపాలైతే, రైతుల్ని గాలికి వదిలేసిన జగన్ ప్రభుత్వం, కనీసం రబీకి సంబంధించి అయినా జాగ్రత్తలు తీసుకుందా అంటే ..అదీ లేదు. ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన వెబ్ సైట్లో చూస్తే, ఏపీ ప్రభుత్వం రబీకి సంబంధించి రూపాయికూడా పంటలబీమా కట్టలేదని తేలిపోయింది. కేంద్రప్రభుత్వ వెబ్ సైట్లో ఏపీ ప్రభుత్వం రూపాయి కట్టలేదని స్పష్టంగా కనిపిస్తుంటే, వ్యవసాయమంత్రి గోవర్ధన్‌రెడ్డేమో ప్రభుత్వం రబీకి సంబం ధించి పంటబీమా ప్రీమియం మొత్తం కట్టిందని అబద్ధాలు చెబుతున్నారు. ఉత్తుత్తి మాటలు కాకుండా వాస్తవాలు బయటపెట్టాలని వ్యవసాయమంత్రిని సవాల్ చేస్తున్నా. నిజంగా పంటలబీమా ప్రీమియం కడితే, ఎప్పుడు కట్టారు.. .ఎంతకట్టారు.. ఏపి పంటలకు కట్టారనే వివరాల్ని మంత్రి తక్షణమే బయటపెట్టాలి. అధికారిక వెబ్ సైట్లో వివరాలు లేకపోతే, బీమా కట్టామని వ్యవసాయమంత్రి అబద్ధాలు చెప్పడం, ముఖ్యమంత్రేమో వివక్షలేని పాలన అని సిగ్గు లేకుండా గొప్పలు చెప్పుకోవడం. ఇది వివక్షలేని పాలనకాదు.. దరిద్రపుగొట్టు పాలన. తోటలు, పంటలు లేకపోయినా వైసీపీ నేతలు, కార్యకర్తలకు బీమా పరిహారం ఎలా అందిందో ముఖ్యమంత్రి చెప్పాలి. వైఎస్సార్ పంటబీమా తీసుకొచ్చింది తన పార్టీవారికి న్యాయం చేయడానికేనా అని జగన్‌ను ప్రశ్నిస్తున్నాం. వైసీపీ నేతలు రైతుల ముసుగులో లక్షలకోట్లు కాజేస్తున్నా, అధికారులు చోద్యం చూస్తున్నారు. పరిహారం లెక్కింపులో రాష్ట్రంలో జరిగిన దారుణాలు మాటల్లో చెప్పలేం. రైతు జీవితాలతో ఆటలాడుతున జగన్ రెడ్డి నిజ స్వరూపం అందరూ తెలుసుకోవాలి. జగన్ రెడ్డి ఇచ్చే అత్తెసరు పరిహారారాన్ని తిరిగి ఆయన ముఖానే కొట్టమన్న రైతుల వేదన చూశాకైనా ముఖ్యమంత్రి తన వైఖరి మార్చుకోవాలి. గత ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులకు దామాషా పద్ధతిలో పరిహారం ఇవ్వాలని, రైతులకు ఇవ్వాల్సిన రూ.1800కోట్లను వెంటనే చెల్లించాలని కాలవ డిమాండ్ చేశారు.

# జగన్ దోచుకున్న డబ్బంతా కక్కిస్తాం

◆ రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబును గెలిపించుకోవాలి ◆ బస్సుయాత్రలో టీడీపీ నేతల పిలుపు

**అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి పిలుపు మేరకు పార్టీ నాయకులు చేపట్టిన భవిష్యత్ గ్యారెంటీ బస్సుయాత్రలు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా కోలాహలంగా జరిగాయి. అమలాపురం, మచిలీపట్నం, కర్నూలు పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో యాత్రలు జరిగాయి.**



**జోన్-2 లో..**

టీడీపీ చైతన్య రథయాత్ర గురువారం అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో ప్రభంజనంలా సాగింది. నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ఆధ్వర్యంలో మామిడికుదురులో అంబేద్కర్, రమాబాయి దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం చైతన్య రథయాత్ర బస్సుకు పూజా కార్యక్రమాలు జరిపి ముందుకు సాగారు. శాసనసభ మాజీ ఉపసభాపతి ఎవి సూర్యనారాయణ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ ఇంఛార్జి బండారు సత్యానందరావు, మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నామన రాంబాబు, మామిడికుదురు మండల టిడిపి అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, రాజోలు నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు ఈలి శ్రీనివాస్, రాజోలు ఎంపిపి కేతా శ్రీనివాస్, రాష్ట్ర తెలుగుమహిళ ప్రధానకార్యదర్శి మంగెన భూదేవి తదితరులు వెంట రాగా చైతన్య రథయాత్ర మాకనపాలెం, ఈదరాడ, కొమరాడ, మగటపల్లి, గోగన్నమఠంల మీదుగా చైతన్య రథయాత్ర రాజోలులో ప్రవేశించింది. గోగన్నమఠం, ములికిపల్లి గ్రామాలలో కొంత కాలంగా పార్టీకి దూరంగా ఉంటున్న టిడిపి సీనియర్ నేతలు భూపతిరాజు సాయిబాబారాజు, అనుచూరి పురుషోత్తం గోగన్నమఠం, ములికిపల్లి గ్రామాల్లో చైతన్య రథయాత్ర సందర్భంగా గొల్లపల్లిని స్వాగతించి టిడిపికి కొత్త ఊపు తెచ్చారు. రాజోలు మండలం పొన్నమండలో మండల టిడిపి అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చైతన్య రథయాత్రకు ఘనస్వాగతం పలికారు. ములికిపల్లి, మెరకపాలెం, కాట్రేనిపాడులంకల మీదుగా మలికిపురం మండలం గొల్లపాలెంకు చేరుకుంది. మండల టిడిపి అధ్యక్షులు అడబాల యుగంధర్ ఆధ్వర్యంలో గొల్లపాలెంలో ఘన స్వాగతం పలికారు. యాత్ర తూర్పుపాలెం చేరిన తరువాత భోజన విరామం ప్రకటించారు. అనంతరం కేశనపల్లి, శంకరగుప్తం, కేశవదాసుపాలెం, టేకిశెట్టిపాలెం, మలికిపురం, విశ్వేశ్వరాయపురం గ్రామాల మీదుగా చైతన్య రథయాత్ర లక్కవరం గ్రామం చేరుకుంది. అనంతరం లక్కవరం ఎంజిఆర్ గార్డెన్స్ లో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గొల్లపల్లి సూర్యారావు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు.

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. జగన్ రెడ్డి మూడున్నర లక్షల కోట్లు దోచుకుని ఇడుపులపాయ బంకర్లలో దాచుకున్నాడని ఆరోపించారు. దేశంలోనే అత్యంత ధనిక సిఎం, అత్యంత అవినీతిపరుడు జగన్మోహనరెడ్డి అని ఆరోపించారు. వైసీపీ కార్యకర్తలను వాలంటీర్లుగా పెట్టుకుని, వైసీపీ నాయకులను సలహాదారులుగా పెట్టుకుని ఖజానాను దోచిపెట్టారని మండిపడ్డారు. జగన్ రెడ్డి, ఆయన అనుచర గణం దోచుకున్న డబ్బంతా కక్కించి తీరతామని ప్రకటించారు. రాజోలు నియోజకవర్గం లో రోడ్ల దుస్థితి చూస్తేనే జగన్ పాలన ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో మన వాళ్ళపై పెట్టిన అక్రమ కేసులన్నీ ఒక్క కలం పోటుతో కొట్టేస్తామని ప్రకటించారు. ఇదే సమయంలో వైసీపీ అక్రమార్కులందరి పైనా కేసులు రీ ఓపెన్ చేస్తామన్నారు. రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందన్నారు. యువత నిరుద్యోగంతో అల్లాడిపోతోందని తెలిపారు. మహిళలు నిత్యావసర వస్తువుల ధరలతో విలవిల్లాడుతున్నారు. రైతాంగం పెట్టిన పెట్టుబడులు రాక, గిట్టుబాటు ధర అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ దుర్మార్గ పరిపాలనతో రాష్ట్ర భవిష్యత్ అగమ్యగోచరంగా మారిపోతున్న తరుణంలో మన భవిష్యత్తుకు భరోసా ఇస్తూ చంద్రబాబు మినీ మేనిఫెస్టోను ప్రకటించారని తెలిపారు. మహిళలు, యువత, రైతులు, బీసిలు ఇలా అన్ని వర్గాల సంక్షేమం కోసం చంద్రబాబు మినీ మేనిఫెస్టో ప్రకటించారని చెప్పారు. చంద్రబాబును మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా మినీ మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకు వెళ్ళాలని యనమల చెప్పారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దివాళా తీయించి ఆయన ఆస్తులు పెంచుకున్నాడని ఆరోపించారు. రాష్ట్ర సంపదను జగన్ సొంత సంపదగా మార్చుకుంటున్న కారణంగా ప్రభుత్వం అప్పుల పాలవుతోందన్నారు. రాష్ట్రం తిరిగి కోలుకోవాలంటే, మన తరువాత తరాల భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజోలు టిడిపి ఇంఛార్జి గొల్లపల్లి రాజకీయాలలో తన కంటే సీనియర్ అన్నారు. రాజోలులో పార్టీ ఇంత బలంగా ఉండటానికి గొల్లపల్లి నాయకత్వ పటిమ కావాలన్నారు. గొల్లపల్లి రాజకీయ జీవితం మరింత పైకి వెళ్లడానికి, రాజోలు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని చెప్పారు.

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ.. జగన్ రెడ్డి దుర్మార్గమైన పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. రాజోలు నియోజకవర్గానికి ఇంఛార్జిగా పని చేస్తున్న సీనియర్ నాయకులు గొల్లపల్లి సూర్యారావును గెలిపించు కోవాలని, చంద్రబాబును సిఎం చేసుకోవాలని ఆయన కోరారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ రేపు జరగబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డి దుర్మార్గ పాలన అంతమొందించడానికి టిడిపి నాయకులు కంకణబద్ధులై పని చేయాలని కోరారు. బాదుడే బాదుడు, ఇదేంఖర్మ కార్యక్రమాల మాదిరిగానే మినీ మేనిఫెస్టోను జనంలోకి తీసుకు వెళ్ళాలని చెప్పారు. వైసీపీని టిడిపి ఒంటరిగా పోటీ చేసినా ఓడిస్తామని, ఇదే సమయంలో కలిసి వచ్చే పక్షాలన్నింటిని కలుపుకుని వెళ్ళాలన్నారు. జనసేన పార్టీతో పొత్తుకు అవకాశాల గురించి మాట్లాడుతూ ఈ నియోజ కవర్గంలో గత ఎన్నికలలో జనసేన గెలిచినందున ఈ సీటుపై ఊహాగానాలున్నాయని అన్నారు. అయితే ఈ నియోజకవర్గంలో టిడిపి బలమైన పక్షంగా ఉంటే టిడిపికే టిక్కెట్టు తీసుకునేలా అధిష్టానాన్ని కోరదామని పితాని చెప్పారు.

12లో..

### నేటి (14-07-2023) భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ బస్సు యాత్రలు

**జోన్-3:**

మచిలీపట్నం పార్లమెంట్‌లోని పామర్రు నియోజకవర్గం మంటాడ హైవే నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-4:**

తిరుపతి పార్లమెంట్‌లోని తిరుపతి నియోజకవర్గం అలిపిరి నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-5 :**

నంద్యాల పార్లమెంట్‌లోని బనగానపల్లి నియోజకవర్గంలో బనగానపల్లి మార్కెట్ యార్డ్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.





# జగన్ దోచుకున్న డబ్బంతా కక్కిస్తాం

11వ పేజీ తరువాయి...

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ కోడికత్తి డ్రామాతో, బాబాయి హత్యను గొడ్డలి వేటంటూ ఆ హత్యను చంద్రబాబు చేయించారని తప్పుడు ప్రచారం చేసి జగన్ అధికారంలోకి వచ్చాడన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని 40 వేల కోట్లు దోచిన జగన్ రెడ్డి అతనే అధికారంలోకి వచ్చాక మరో 3.5 లక్షల కోట్లు దోచేశాడన్నారు. లిక్కర్ వ్యాపారంతో దోపిడీ, ఇసుకతో దోపిడీ, సంక్షేమ పథకాలలో దోపిడీ... ఇలాంటి దోపిడీ దొంగ మనకు అవసరమా అని గోరంట్ల ప్రశ్నించారు.

మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను జనంలోకి తీసుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. నాలుగు సంవత్సరాల మూడు నెలల జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధికి పూర్తిగా దూరమైందన్నారు. రూ.2.30 లక్షల కోట్లు బటన్ నొక్కి సంక్షేమ పథకాలకు ఇచ్చామని చెబుతున్న జగన్ రెడ్డి పది లక్షల కోట్లు అప్పులు చేశాడని ఆరోపించారు.

అమలాపురం పార్లమెంట్ టిడిపి ఇంచార్జి గంటి హరీష్ బాలయోగి మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నాలుగేళ్లలో రాష్ట్రాన్ని పూర్తిగా ధ్వంసం చేశారని మండిపడ్డారు. నవరత్నాలు అంటూ నవమోసాలు చేశారని ఆరోపించారు. వంటగ్యాస్ సిలెండర్ ధర 600 నుండి 1200కు పెరిగిందని, నిత్యావసర వస్తువుల ధరలు, ఛార్జీలు, పన్నులు అన్నీ పెంచేసి ఆర్థిక భారం మోపారని మండిపడ్డారు. అమ్మ ఒడి పథకాన్ని నిర్వీర్యం చేసి ఇంటికి ఒక బిడ్డకే విద్యావకాశం కల్పిస్తామనడం జగన్ అవివేకానికి నిదర్శనమని అన్నారు.సభకు అధ్యక్షత వహించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి మాట్లాడుతూ మినీ మేనీఫెస్టోలో సూపర్ సిక్స్ హామీల గురించి వివరించారు. ముఖ్యంగా చంద్రబాబు ప్రకటించిన తల్లికి వందనం, మహాశక్తి, దీపం పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరమని ఆమె చెప్పారు.

ఈ సభలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ ఎవి సూర్యనారాయణరాజు, శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపి ఎజెవి బుచ్చిమహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు, మాజీ ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, చిల్లా జగదీశ్వరి, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు మెట్ల రమణబాబు, డొక్కా నాథబాబు, జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, గుబ్బల శ్రీనివాస్, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, టిడిపి నాయకులు అడబాల సాయిబాబు, యెనుముల నాగు, చెల్లింగి సత్యనారాయణ, బోళ్ళ వెంకటరమణ, కసుకుర్తి త్రినాథస్వామి, తెలుగుమహిళ నాయకులు బందెల పద్మ, కాంద్రేగుల భవానీ తదితరులు పాల్గొన్నారు.

**జోన్-3లో..**

మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో బస్సు యాత్ర నిర్వహించారు. నియోజకవర్గం ఇంచార్జి బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుల సారధ్యంలో యనమలకుదురు లోని ఆలయంలో ప్రతేక ప్రార్ధనలు నిర్వహించి యాత్ర ప్రారంభించారు అక్కడనుండి బయలుదేరి అదే ప్రాంతంలో ఉన్న యనమలకుదురు బ్రిడ్జి వద్దకు చేరుకుని టీడీపీ హయాంలో 70 శాతం బ్రిడ్జి నిర్మాణం జరిగితే ఈ ప్రభుత్వం లో మిగిలిన పనులు చేయలేని బ్రిడ్జి వద్ద సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం సిద్దార్థ కాలేజీ వద్ద 90శాతం పై ఓవర్ పూర్తి చేస్తే మిగిలిన పనులు పూర్తి చేయలేదంటూ పై ఓవర్ దగ్గర, పాడైపోయిన మహానాడు రోడ్ దగ్గర, పోరంకి పంట కాలువ వద్ద సెల్ఫీలు తీసుకున్నారు. పోరంకిలో మధ్యాహ్న భోజనం అనంతరం ఉప్పులూరి లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. పునాదిపాడు వద్ద కాటన్ దొర విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుదేరు గ్రామంలో అసంపూర్తిగా మిగిలిన బ్రిడ్జి దగ్గర సెల్ఫీ తీసుకున్నారు. తరువాత ఉయ్యూరు పట్టణ మెయిన్ సెంటర్ లో దాదాపు 1000 నుండి 1200 వరకు కార్యకర్తలతో సభ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పోలీట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ ,శాసన మండలి సభ్యురాలు పంచుమర్తి అనురాధ, జాతీయ అధికార ప్రతినిధి గొట్టిపాటి వెంకట రామ కృష్ణ ప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమా, పెనమలూరు నియోజకవర్గ ఇంచార్జి బోడె ప్రసాద్, గుడివాడ నియోజకవర్గం ఇంచార్జి రావి వెంకటేశ్వర రావు, నియోజకవర్గ పరిశీలకులు జువ్వది రాంబాబు, పెడన నియోజకవర్గ ఇంచార్జి కాగిత కృష్ణ ప్రసాద్, పామర్రు నియోజకవర్గ ఇంచార్జి వర్ల కుమార్ రాజా, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేధవ్యాస్ ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శ కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య), రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్), గుజ్జర్లపూడి బాబు రావు,

నిమ్మగడ్డ సత్యసాయి, వీరంకి గురుమూర్తి, మాచిన శివ ప్రసాద్, బత్తిన దాస్,







కంకిపాడు మండల పార్టీ అధ్యక్షుడు రవీంద్ర ప్రసాద్, ఉయ్యూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులడు వెంకట కుటుంబరావు, ఉయ్యూరు టౌన్ మండల పార్టీ అధ్యక్షులు జంపన గురునాదం గారు, శొంఠి శివరామ కృష ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ వెలగపూడి శంకర్ బాబు, అంతమనేని అజాద్, మారుపూడి ధనకోటేశ్వరరావు, కూనపురెడ్డి శ్రీనివాస్, కొండా ప్రవీణ్, అన్నే దానయ్య, యార్లగడ్డ సుచిత్ర గారు, రత్న కుమారి, దండమూడి చౌదరి, దోనేపూడి రామ, ఉప్పలపాటి ప్రవీణ్, షైక్ షకీలా, రంజిత్ కుమార్, కోయ ఆనంద్ ప్రసాద్, టౌన్ సెక్రటరీ పంద్రాజు చిరంజీవి, రూరల్ సెక్రటరీ శరత్, జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి షైక్ బుజ్జి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొణతం సుబ్రహ్మణ్యం, కొండా రత్న వేణి, సలోమి సంతోషి, తుమ్మల రాంకుమార్, బోడె సురేంద్ర, సంగీపు రంగారావు, బొప్పన లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

**జోన్ -5లో..**

కర్నూలు పార్లమెంటు పరిధిలోని డోన్ నియోజకవర్గ ఇంచార్జి ధర్మవరం సుబ్బారెడ్డి గారి అధ్వర్యంలో బస్సుయాత్ర నిర్వహించారు. ముందుగా బేతంచెర్ల పట్టణం నుంచి బైక్ ర్యాలీ చేసి సిమెంట్ నగర్ చేరుకోని భవిష్యత్తు బరోసా యాత్ర ప్రారంభించారు. యాత్రకు బుగ్గనపల్లి, బుగ్గనపల్లి తాండలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. బేతంచెర్ల పట్టణంలో ప్రవేశించడానికి ముందు స్థానిక దేవాలయంలో పూజలు చేసి ర్యాలీ గా బయలుదేరారు. బేతంచెర్ల పట్టణం పాత బస్టాండ్ సెంటర్ లో బహిరంగ సభ నిర్వహించారు. తరువాత ఇటీవల మరణించిన టీడీపీ కార్యకర్త వెంకట స్వామి కుటుంబానికి బేతంచెర్ల మండల నాయకులు 2 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేశారు. అనంతరం చర్చికి వెళ్లి ప్రార్థనలు చేసారు. తరువాత శేషారెడ్డి స్కూల్ దగ్గర సెల్ఫీ ఛాలెంజ్ చేసారు. అనంతరం గొర్లగుట్ట గ్రామం వరకు ర్యాలీ చేసి కార్యక్రమం ముగించారు.

ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్ఎండీ ఫరూక్, పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, పార్లమెంట్ ఇంచార్జి మండ్ర శివానంద రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్‌లు ఎం సుబ్బారెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి , అళ్లగడ్డ యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు వలసల రామకృష్ణ,

వి.రామ చంద్రరావు , ఏపీఆర్ ప్రసాద్ నియోజకవర్గం పరిశీలకుడు కాటమయ్య , రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయ సూర్య, నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వరరెడ్డి, నంద్యాల పార్లమెంట్ టీసీ సెల్ అధ్యక్షుడు మల్లికార్జున, డోన్ పట్టణం, గ్రామీణ , ప్యాపిలి, బేతంచెర్ల పట్టణం, గ్రామీణ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో పాటు జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# చంద్రన్నతోనే మహిళా సంక్షేమం సాధ్యం

- చంద్రన్నతోనే మహిళా సంక్షేమం సాధ్యం
- మహిళలకు రాజకీయంగా పెద్దపీట వేసింది తెలుగుదేశమే
- నేడు మహాశక్తి కార్యక్రమం ప్రారంభం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి (చైతన్యరథం):** టీడీపీ పార్టీ జాతీయ కార్యాలయంలో ఈ నెల 14వ తేదీ శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మహాశక్తి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని నియోజకవర్గాలలోని మహిళా నాయకులు పాల్గొననున్నారు. అనంతరం ప్రత్యేకంగా మహాశక్తి కోసం ఏర్పాటు చేసిన వాహనాలను చంద్రబాబు జెండా ఊపి ప్రారంభిస్తారని గురువారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు తెలిపారు. మహానాడు వేదికగా ప్రత్యేకంగా మహిళల కోసం ప్రకటించిన "మహాశక్తి" కార్యక్రమంపై ఈ సందర్భంగా అవగాహన కల్పిస్తారు. మహిళా మహిళల కోసం పొందుపర్చిన ప్రతి అంశాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసి చూపుతుంది.

ప్రతి మహిళ మహాశక్తి కార్యక్రమ ప్రారంభోత్సవానికి హాజరై విజయవంతం చేయాలన్నారు. మహాశక్తి కార్యక్రమానికి నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర, పార్లమెంట్, నియోజవర్గ, మండల, గ్రామ, వార్డు కమిటీల మహిళా సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా ఎంపీటీసీలు, మహిళా కౌన్సిలర్లు, మహిళా కార్పొరేటర్లు, మహిళా సర్పంచులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరు కానున్నారని తెలిపారు.

# ఇటుక బట్టీల వ్యాపారాన్ని కుటీర పరిశ్రమగా గుర్తించండి

- నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేత -



**ఉదయగిరి / విజయవాడ (చైతన్యరథం):** ఇటుక బట్టీల వ్యాపారాన్ని కుటీర పరిశ్రమగా గుర్తించాలని విజయవాడలోని పలువురు ఇటుక బట్టీల వ్యాపారులు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. బుధవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోనీ భవానిపురం ప్రాంతంలో స్థిరపడిన ఇటుక బట్టీల పలువురు యజమానులు యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు, భవానీపురం ప్రాంత మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్యల ఆధ్వర్యంలో నారా లోకేష్‌ని కలిసి తమ సమస్యలను యువనేతకు విన్నవించారు. లోకేష్‌ను కలిసిన వారిలో ఇటుక బట్టీల సంఘం అధ్యక్షులు గుండపనేని బాబురావు చౌదరి, కార్యదర్శి సుధాకర్ మల్లెంపాటి గురవయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిందే

- అధాని గంగవరం పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ ఆందోళన
- మద్దతు తెలిపిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



**విశాఖ (చైతన్యరథం) :** గంగవరం పోర్టు యాజమాన్యం మొండి వైఖరిని నిరసిస్తూ నిర్వాసిత కార్మికులు చేపట్టిన నిరసన 10వ రోజుకు చేరింది. తమకు వేతనాలు పెంచాలని, తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అదానీ గంగవరం పోర్టు ఎంప్లాయిస్ యూనియన్ పెదగంట్యాడ టీసీ రోడ్డు మహాత్మాగాంధీ జంక్షన్‌లో చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలు చేపట్టారు. ఇందులో భాగంగా పలువురు కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఈ నిరసన దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్వాసిత కార్మికుల న్యాయ సమ్మతమైన డిమాండ్లను పోర్టు యాజమాన్యం సామరస్యంగా పరిష్కరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ చెబుతున్నా యాజమాన్యం మొండి వైఖరిని అవలంభిస్తుండడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన అధికారాలను వినియోగించి గట్టిగా చెబితే పోర్టు యాజమాన్యం ఎందుకు వినదని ప్రశ్నించారు. అందువల్ల ప్రభుత్వం కలుగజేసుకుని పోర్టు యాజమాన్యంతో సంప్రదింపులు చర్చించి కార్మికులకు వేతనాలు పెంచేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వేల కోట్లు విలువచేసే గంగవరం పోర్టును స్వార్ధ ప్రయోజనాల కోసం కేవలం రూ.600 కోట్ల అమ్మేశారని మండిపడ్డారు. పోర్టు కోసం న్యాయమైన పోరాటం చేస్తున్న వారిపై ఉక్కు పాదంతో ఉద్యమాన్ని అణిచివేసే ధోరణిలో ఈ ప్రభుత్వం ఉండడం దుర్మార్గమన్నారు. అంతకముందు శ్రీకాకుళం జిల్లాలో జరిగిన మత్స్యకార మహాసభలో కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు.

# భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో ఉద్రిక్తత

- టీడీపీ శ్రేణుల్ని అడ్డుకున్న పోలీసులు -







**వేమూరు (చైతన్యరథం):** భట్టిప్రోలు గ్రామంలో గత బుధవారం వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబుల దిష్టిబొమ్మలు దహనం చేయడాన్ని నిరసిస్తూ గురువారం భట్టిప్రోలు మండలంలో టీడీపీ శ్రేణులు శాంతియుత నిరసన చేపట్టారు. ఈ నిరసనను పోలీసులు అడ్డుకోవడంతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. టీడీపీ నేతలు చేపట్టిన నిరసనకు అనుమతి లేదంటూ పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించేశారు. అంతక ముందు పల్లెకోనలో టీడీపీ శ్రేణులు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రి మేరుగ నాగార్జున దిష్టిబొమ్మలు తగలబెట్టారు. దీంతో పోలీసులు టీడీపీ నేతల్ని అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. తెలుగుదేశం కార్యకర్తలు పోలీసు వాహనాలకు అడ్డంగా కూర్చొని నిరసన తెలియజేశారు. వైసీపీ వారికి ఒక న్యాయం మాకో న్యాయమా? అని వారు ప్రశ్నించారు.

# టీడీపీ కార్యకర్తలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- డీజీపీకి అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి (చైతన్యరథం):** అనంతపురం జిల్లా తాడిపత్రిలో టీడీపీ కార్యకర్తలపై దాడికి దిగి హత్యాయత్నం చేసిన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర డీజీపీకి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం లేఖ రాశారు. ఓటరు జాబితాను పరిశీలిస్తున్న టీడీపీ కార్యకర్తలు రమణ, మణికంఠలపై బలవంతంగా మోటార్ సైకిళ్లపై ఎక్కించుకుని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వద్దకు తీసుకెళ్లారన్నారు. అక్కడ ఇనుప రాడ్లతో తీవ్రంగా కొట్టారన్నారు. ఈ దారుణానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

# ముస్లిం మైనార్టీలకు వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదు

- ముస్లిం మైనార్టీల సహకారంతో చంద్రబాబు సీఎం కావడం ఖాయం
- ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట (చైతన్యరథం):** ముస్లిం మైనార్టీలకు వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదన్న విషయాన్ని ముస్లిం మైనార్టీలు గ్రహించారని... వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. జగన్ పాదయాత్రలో అలవికాని అమలు ఇచ్చి ముస్లిం మైనార్టీలను కూడా మోసం చేశారని.. నవరత్నాల పేరుతో నవమోసాలకు పాల్పడ్డారని.. అందరికీ వర్తించే నవరత్నాలను మాత్రమే ముస్లింలకూ ఇస్తూ సరిపెడుతున్నారని ప్రత్తిపాటి అన్నారు. ఘర్ ఘర్ మై నారా చంద్రబాబు హమారా పేరుతో నరసరావుపేట జమీందార్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పల్నాడుజిల్లా ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశంలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. టీడీపీ హయాంలో ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి ఎంతో కృషి చేయడంతో పాటు... ప్రత్యేక బడ్జెట్ ద్వారా పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినట్లు ప్రత్తిపాటి తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు సంక్షేమ పథకాలు దక్కకుండా చేశారని ప్రత్తిపాటి అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన దుల్హన్, రంజాన్ తోఫా, విదేశీ విద్యను రద్దు చేసి కష్టాల్లోకి నెట్టారని.. ముస్లిం మైనార్టీలకు అమలవుతున్న పథకాలను రద్దు చేశారని.. ఇచ్చిన హామీలను కూడా నిలబెట్టుకోలేదని ప్రత్తిపాటి తెలిపారు. ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు, స్వయం ఉపాధి రుణాలు, హజ్ భవనం సహా ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీలన్నింటినీ అటకెక్కించారని ప్రత్తిపాటి విమర్శించారు. ముస్లిం యువతకు రూ.లక్ష వరకు రుణం ఇచ్చే స్వయం ఉపాధి పథకం లేకుండా చేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పండగ నాడు పేద ముస్లింలకు అండగా ఉండేందుకు చంద్రన్న రంజాన్ తోఫా ద్వారా సుమారు 12.50 లక్షల ముస్లింలకు ఉచితంగా సరకులు ఇచ్చామని.. వైసీపీ అధికారంలోకి రాగానే రంజాన్ తోఫా రద్దు చేసి పేద ముస్లింల పొట్ట కొట్టిందని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. గౌరవ వేతనం ఇవ్వాలంటూ ఆదాయం లేని 2 వేల మసీదుల్లోని పేద ఇమామ్‌లు, మౌజమ్‌లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోలేదని... గౌరవ వేతనం ఇవ్వకుండా మొండిచేయి చూపారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీల కోసం ప్రత్యేక బడ్జెట్ పెట్టి వారి కోసమే ఖర్చు చేశామన్నారు. మైనార్టీల కోసం తీసుకొచ్చిన ప్రత్యేక బడ్జెట్‌ను రద్దు చేశారని.. ముస్లిం మైనార్టీలకు టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నీ రద్దు చేశారని అన్నారు. టీడీపీ హయాంలో విజయవాడ, కడపలో 90 శాతం పూర్తయిన హజ్‌హౌస్ నిర్మాణ పనుల్లో.. మిగిలిన పది శాతాన్ని నేటికీ పూర్తి చేయలేదన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలపై దాడులు, అత్యాచారాలు పెరిగాయని.. అన్ని రకాలుగా వేధిస్తున్నారని, నారా లోకేశ్ చేపట్టిన యువగళం ప్రజాగళంగా మారిందని.. ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల ఓట్లతో గద్దెనెక్కిన జగన్... అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలకు అడుగడుగునా అన్యాయం చేస్తున్నారని, నా ఎస్సీ ఎస్టీ, నా బీసీ, మైనార్టీలు.. మీ బిడ్డను అంటూ జగన్ అబద్ధాలు చెబుతూ మోసం చేస్తున్నారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. మైనార్టీలకు రక్షణ, ప్రత్యేక బడ్జెట్, సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే చంద్రబాబు ప్రభుత్వమే రావాలని ముస్లిం మైనార్టీలంతా కోరుకుంటున్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. టీడీపీతోనే ముస్లిం మైనార్టీల అభ్యున్నతి సాధ్యమని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

## కొత్త ఓటర్లు నమోదు ప్రక్రియను పూర్తిచేయాలి

- మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**మార్కాపురం (చైతన్యరథం):** నాయకులు, కార్య కర్తలు వారం రోజులు పాటు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని పార్టీ శ్రేణులకు మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారా యణరెడ్డి పిలుపునిచ్చారు. తుర్లపాడు మండలం, మీర్జాపేట, కలుజువ్వల పాడులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. మొదటిగా మీర్జాపేటలో జరిగిన కార్యక్రమంలో గొల్లపల్లి, నాగేళ్ల ముడుపు గ్రామాల కార్యకర్తలు కూడా హాజరయ్యారని, ప్రమాదం జరిగినప్పుడు ఇక ప్రజలను కలుస్తానని అనుకోలేదని తిరిగి ప్రజల



ఆశీస్సులు దేవుని దయతో ఇప్పుడు ప్రజల ముందు కు వచ్చానని ఇక ప్రజల కోసమే ఈ పునర్జన్మ అంకితం అన్నారు. త్వరలో నారా లోకేష్ బాబు పర్యటన మన నియోజకవర్గంలో ఉందని ప్రతి ఒక్కరు పాల్గొని పర్యటన విజయవంతం చేయాలని పార్టీ నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దగదర్తి పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త

- భారీగా మోహరించిన పోలీసు బృందం



**కావలి (చైతన్యరథం):** దగదర్తి మండలం, దగదర్తి పోలీస్ స్టేషన్ వద్ద కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో చేరిన టీడీపీ శ్రేణులతో గ్రావెల్ మాఫియాపై పోలీసులతో మాలేపాటికి వాగ్వాదం జరిగింది. కేసులకు, అరెస్టులకు భయపడనని పోలీసులకు ఆయన తెలిపారు.ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తూనే ఉంటానని మాలేపాటి వ్యక్తం చేశారు.

## తుని నియోజకవర్గంలో 'మీ ఇంటికి మీ దివ్య' కార్యక్రమం

**తుని (చైతన్యరథం):** చంద్రబాబు ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యాని ఫెస్టో కరపత్రాలను తుని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య, సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు పంపిణీ చేశారు. తుని టౌన్ లోగల 3వ వార్డులో 'మీ ఇంటికి మీ దివ్య' కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ 'భవిష్యత్తుకు గ్యారెంటీ' మ్యాని ఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలు మహిళా శక్తి, నిరుద్యోగ భృతి, అన్నదాత పేద వాళ్ళను ధనికులుగా మార్చడం ,బీసీలకు రక్షణ చట్టం వంటి పథకాలు ద్వారా ఎంత లబ్ధి చేకూరుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో యనమల



శివరామకృష్ణన్, మోతుక్కూరి వెంకటేష్, సుర్ల లోవ రాజు,ఇనుగంటి సత్యనారాయణ, లంక సునీల్, దేగల నాగార్జున,ఆనంద్ కుమార్, పులిశ్రీను, సుబద్రరావు, దొంతిమల్ల శ్రీను,దినేష్,దొంతిమల్ల అప్పారావు, సకా దాసు,లంక రూపేష్ రాజు, వెలుగొండి గౌరేష్, వేణు,దిబ్బ శ్రీను, మళ్ళ గణేష్, జగన్మోహన్, అరిగేల నరసింహ మూర్తి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట నష్టపోతున్న రైతులకు పరిహారం అందించాలి

రైతులతో కలిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన మాజీ మంత్రి దేవినేని ఉమా



**మైలవరం (చైతన్యరథం):** రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం గొల్లపూడి నుండి పెదావుటుపల్లి అరులైన్ల జాతీయ రహదారీ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులతో కలిసి రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గుంటూరు జిల్లా కాజా నుంచి కృష్ణా నదిపైగా గొల్లపూడి - పెద అవుటుపల్లి వరకు రహదారి విస్తరణ పనులకు ప్యాకేజీ నెంబర్ మూడులో ఇచ్చిన భూములకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడంలో జాప్యం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ అధికారులకి, జాతీయ రహదారి అధికారులకి సమన్వయ లోపంతోనే భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరుగుతుందని, జాతీయ రహదారికి ఇరువైపులా గోడ నిర్మాణంతో పాటు పొలాల్లోకి, ఇళ్ల ప్లాట్లకు వెళ్లడానికి వీలుగా సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ విషయంలో రైతులకు న్యాయం జరిగే వరకు టీడీపీ అండగా ఉంటుందని, అవసరమైతే బాధితులతో కలిసి ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమౌతామని దేవినేని ఉమా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## తిరువూరు 3వ రోజు 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో శావల దేవదత్



**తిరువూరు (చైతన్యరథం)** : తిరువూరు నియోజకవర్గంలో 3వరోజు 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా మినీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన సూపర్ 6 పథకాలను ఇంటింటికీ వెళ్లి తిరువూరు నియోజక ఇన్చార్జి శావల దేవదత్ వివరించారు. గంపలగూడెం గ్రామ పంచాయితీలో 3వ రోజు రామాలయం గుడి దగ్గర నుండి, కురవ, గౌడ, వడ్డెర బజార్‌లో వున్న ప్రతి ఇంటికి వెళ్ళి కర పత్రాలు పంపిణి చేశారు. వడ్డెర కాలనీలో వున్న కుటుంబాలు, కాలనీ సమస్యలు దేవదత్ దృష్టికి తీసుకు వచ్చారు. రచ్చబండ కార్యక్రమంలో వీరా రెడ్డి మాట్లాడుతూ.. సూపర్ 6 పథకాలను అందరికీ వివరించారు. దేవదత్ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు చక్కటి ఆలోచనతో, దూర దృష్టితో, పేద కుటుంబా లను ఆదుకోవాలి అని, ప్రతి కుటుంబానికి లక్షకు పైగా లబ్ధి చేకూరే విధంగా పథకాలను ప్రకటించారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేగళ్ళ వీరా రెడ్డి, కాజా రవి కుమార్, లోబిశెట్టి రామ కృష్ణ, రాఘవమ్మ, మేక భూషణం, శవల్ల రవి, యాసరపు ముత్యాలరావు, యాసారపు రామ కృష్ణ, వాకా బసవయ్య, చింతల మల్లేష్, రామిశెట్టి వేణు, కరెడ్ల అలేఖ్య, యాశారపు వెంకటేశ్వర రావు, తమ్మిసెట్టి చిన పుల్లయ్య , చల్లా శ్రీను, దోర్నాల రామ కృష్ణ, యాసారావు నాగ రాజు, కోట జ్యోతి, చల్లా సీత, చల్లా తిరుపతమ్మ, చల్లా దురా, చల్లా అలివేలు , చల్లా నాగ మణ, చల్లా భులక్ష్మి, తమ్మిసెట్టి జమలమ్మ, చల్లా ఉప్పలమ్మ, హనుమంతు, మాధవ రావు శ్రీను, అంజయ్య, గంగ రాజు, నాగ రాజు, గోప రాజు, నరసింహ రావు , పిచ్చయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు ఇప్పటికైనా పాఠ్యపుస్తకాలు ఇప్పించండి

టీఎన్ఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లగూర చరణ్ సాయి యాదవ్



**తాడేపల్లి (చైతన్యరథం)** : తాడేపల్లిలోని బోర్డ్ అఫ్ ఇంటర్మీడియట్ కార్యాలయంలో బోర్డ్ ఆఫ్ ఇంట ర్మీడియట్ కమిషనర్ సౌరబ్ గౌర్ ఐ.ఏ.ఎస్‌ని కలిసి ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థు లకు తక్షణమే ఉచిత పాఠ్యపుస్త కాలు ఇప్పించాలని టీఎన్ఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి చరణ్ యాదవ్ ఆధ్వర్యం లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ చరణ్ సాయి యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ కూడా పేద,బడుగు, బలహీన వర్గాలకు చెందినవారే. ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదవాడికి విద్య అందకూడదని ప్రధాన లక్ష్యంగా ఉచిత పుస్తకాలు కూడా ఇవ్వకుండా ఆ విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారన్నారు.

నేడు ఇంటర్మీడియట్ ప్రభుత్వ కళాశాలలు ప్రారంభమై 40 రోజులు గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకపోతే వాళ్లు ఏమి చదువుతారని ప్రశ్నించారు? ప్రభుత్వం రాకముందుకు నేను ఉన్నాను నేను విన్నాను, నేను మీ మామని చెప్పి నేడు విద్యార్థుల కోసం కొత్త పథకాలు ఏవి ఏర్పాటు చేయకుండా ఉన్న పథకాలను రద్దు చేసుకుంటూ పేదవాడికి విద్యను దూరం చేయడం ప్రధాన లక్ష్యంగా ఈ కంసమామ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. టీఎన్ఎస్ఎఫ్‌గా డిమాండ్ చేస్తున్నాం రాష్ట్రంలో చదువుతున్న ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యార్థులందరికీ తక్షణమే ఉచిత పుస్తకాలు ఇవ్వాలని లేని పక్షంలో రాష్ట్రంలో విద్యార్థులతో కలిసి ఈ వైయస్సార్ సిపి ప్రభుత్వాన్ని రద్దుచేయడానికి నూతన పోరాటానికి టిఎన్ఎస్ఎఫ్ సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు రవికుమార్, రాజేష్, శివ,విజయ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడు సత్యం మృతి పార్టీకి తీరని లోటు

విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శ్రీనివాస్



**గంపలగూడెం (చైతన్యరథం):** టీడీపీ సీనియర్ నాయకులు స్వర్గీయ నామ సత్యనారాయణ (సత్యం) పార్థివ దేహానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. నామ సత్యం మృతి గంపలగూడెం మండల తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అన్నారు. పెనుగోలను అభివృద్ధిలో నామ సత్యం ప్రముఖ పాత్ర పోషించారు.నీటి సంఘం అధ్యక్షుడిగా, సొసైటీ అధ్యక్షుడిగా రైతులకి మేలు జరిగే కార్యక్రమాలు ఎన్నో చేపట్టారు. ఎంపీటీసీగా గ్రామాభివృద్ధికి మండలాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు.సత్యం మృతి పార్టీకి తీరని లోటు సత్యం కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఎల్లవేళలా తెలుగుదేశం పార్టీ , నేను అండగా ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా , మండల, గ్రామ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధూళిపాళ్ళ ఆధ్వర్యంలో ఈవో కార్యాలయం ముట్టడి

- భూబకాసురులపై చర్యలు తీసుకోవాలంటూ నిరసన
- శ్రీభావనారాయణస్వామి వారి దేవస్థాన భూములు కాపాడాలని డిమాండ్



**పొన్నూరు (చైతన్యరథం):** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుంటుంటే... వైసీపీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలను దోచుకుంటున్నారు. దేవదాయశాఖ అధికారులతో కలసి వైసీపీ ఎమ్మెల్యే శ్రీభావనారాయణ స్వామివారి దేవస్థాన భూములను దోచుకు నేందుకు పథకం పన్నారని, ఈ విషయంలో విచారణ జరిపి భూదోపిడిని అడ్డుకోవాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక టీడీపీ నేతలతో కలిసి పొన్నూరులోని దేవాదాయశాఖ ఈవో కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి స్వామివారి భూములు కాపాడాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే కనుసన్నల్లోనే భూదోపిడికి తెరతీశారని దీనిపై ఈవో సమాధానం చెప్పాలన్నారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ళ నరేంద్ర మాట్లాడుతూ... ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ దందాలకు తెర తీశారని, ఆటోనగర్ పేరుతో రైతులను మోసం చేసి దొంగ సంతకాలతో భూములను హస్తగతం చేసుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఈవో, ఎమ్మెల్యే కుమ్మక్కై దేవస్థానానికి చెందిన తొమ్మిది ఎకరాల భూమిని అప్పనంగా కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే పథకం ప్రకారం దేవాలయ భూములను 33 సంవత్సరాల లీజుకి ప్రతిపాదించడం, తన భార్యను ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా నియమించడం, అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి రికార్డులు తారుమారు చేయడం ఎందుకోసమో చెప్పాలన్నారు. ప్రజా అవసరాలను గాలికొదిలేసి సొంత అవసరాలకు భూములు వాడుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు.

రైతుల లీజు గడువు పూర్తికాకుండానే, సాగు చేసుకుంటున్న కౌలు దారుల్ని అర్ధాంతరంగా బయటకు పంపించడంలో ఉన్న మతలబు ఎంటో చెప్పాలన్నారు. ఎమ్మెల్యే రోశయ్య పథకం ప్రకారమే అస్తులను తన అనుచ రులకు కట్టబెట్టడానికి వ్యూహం రచించారని, శ్రీ భావనారాయణ స్వామి దేవాలయ ఈవో రైతుల నుంచి మోసపూరితంగా సంతకాలు చేయించుకొని



కోట్ల రూపాయల భూముల్ని కొట్టేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో దేవాదాయశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి దోషుల్ని శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతలపూడి నియోజకవర్గ
# నేతలతో అధినేత భేటీ

- పార్టీ స్థితిగతులు, నేతల పనితీరుపై చర్చ



**చింతలపూడి / మంగళగిరి (చైతన్యరథం):** చింతలపూడి నియోజకవర్గ ముఖ్యనేతలతో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు గురువారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని పార్టీ స్థితిగతులు, నేతల పనితీరుపై చర్చించారు.

రాబోయే ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని నేతలకు చంద్రబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు, నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు, రైతు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి గుత్తా సత్యసాయి వర ప్రసాద్ (పెదబాబు), కోనేరు సుబ్బారావు, మండవ లక్ష్మణరావు, నంబురి రామచంద్రరాజు, మండల పార్టీ అధ్యక్షులు సాయిల సత్యనారాయణ, కిలారు సత్యనారాయణ, మాటూరి వెంకట్రామయ్య, రావూరి కృష్ణ, గరిమెళ్ళ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ రాయలసీమ
# డిక్లరేషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి

- రాయలసీమ తెలుగు యువత నేతలకు అధ్యక్షుడు సూచన



**తిరుపతి (చైతన్యరథం):** యువగళం పాదయాత్రలో మన యువనాయకులు నారా లోకేష్ విడుదల చేసిన మిషన్ రాయలసీమ డిక్లరేషన్‌పై ప్రజలుకు చేరువయ్యేలా రాయలసీమ (తిరుపతి, రాజంపేట,చిత్తూరు, కర్నూలు, కడప, నంద్యాల, హిందూపూర్, అనంతపురం) తెలుగుయువత రాష్ట్ర, పార్లమెంట్, అసెంబ్లీ కమిటీ సభ్యులు చేపట్టాల్సిన కార్యాచరణ విదివిధానాలను తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు జూమ్ మీటింగ్ ద్వారా సూచించారు. మిషన్ రాయలసీమ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని కోరారు.



**ప్రకాశం, హెచ్ ఎం పాడు మండలం దొడ్డిచింతలలో టీడీపీలోకి భారీగా చేరిన వైసీపీ కుటుంబాలు, వైసీపీ సర్పంచ్ బ్రహ్మారెడ్డితో పాటు పార్టీని వీడిన వైసీపీ నాయకులు. వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన 250 కుటుంబాలు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**

చైతన్యరథం

# ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు టీడీపీ గ్యారెంటీ

▲ డోన్ నియోజకవర్గ టీడీపీ నేత ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి




డోన్ (చైతన్యరథం): ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు టీడీపీ గ్యారెంటీ ఇస్తుందని, మహానాడు వేదికగా చంద్రబాబు విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని డోన్ నియోజకవర్గ టీడీపీ నేత ధర్మవరం సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు.గురువారం భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్ర బేతంచేర్ల మండలంలో ప్రవేశించిన నేపథ్యంలో బస్సు యాత్రకు స్థానిక టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ... 5 కోట్ల ఆంధ్రుల "భవిష్యత్తుకు గ్యారంటీ" ఇస్తూ... తెలుగుదేశంపార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలు, 18 సంవత్సరాలు నిండిన స్త్రీల కు "అడబిడ్డ నిధి" కింద నెలకు 1500, "తల్లికి వందనం" పథకం కింద ఏడాదికి కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా 15000 వేలు, "దీపం" పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగాను, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు "యువగళం నిధి" కింద నెలకు 3000 వేల రూపాయలు అందివ్వనున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినపుడునుండి నుంచి పరిశ్రమలు లేక నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని తెలిపారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహానాడలో ప్రకటించిన మేనిఫెస్టోని తప్పకుండా అమలు చేస్తామని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్ఎమ్‌డీ ఫరూక్, నంద్యాల జిల్లా టీడీపీ పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ మాండ్రా శివానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బి.సి.జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మేనిఫెస్టోలో పథకాలను వివరిస్తున్న పుత్తా నరసింహారెడ్డి



చెన్నూర్(చైతన్యరథం): కడప పార్లమెంట్ కమలాపురం నియోజకవర్గములోని చెన్నూర్ మండలం కొక్కరాయ పల్లిలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రములో భాగంగా టీడీపీ మినీ మేనిఫెస్టోలోని తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది చదువుకుంటున్న పిల్లలు వున్నా ఒక్కక్కరికి సవంత్సరానికి రూ .15,000, ఆడబిడ్డ నిధి పథకం కింద 18 సంవత్స రాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ .1500, దీపం పథకం కింద ప్రతి ఇంటికి సంవత్సరానికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, యువగళం నిధి కింద నిరుద్యోగులకు నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి, 20 లక్షల మందికి యువతకు ఉపాధి, అన్న దాతకు ప్రతి ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం, ఇంటింటికి మంచి నీరు పథకం కింద ప్రతి ఇంటికి రక్షిత మంచి నీరు కుళ్లాయి కనెక్షన్, బీసీలకు రక్షణ చట్టం, పీ4 విధానంలో పేదలను సంపన్నులను చెయ్యడం లాంటి పథకాల గురించి ఇంటింటికి వెళ్తూ ప్రజలకు వివరిస్తు ప్రజల్ని చైతన్య పరుస్తూ టీడీపీ కి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్న కమలాపురం నియోజకవర్గం ఇంచార్జి పుత్తా నరసింహ రెడ్డి. ఈ కార్యక్రమములో చెన్నూరు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని శాంతి భద్రతలకు విఘాతం

▲ సమాచార హక్కు కోరిన విజయవాడ టీడీపీ నేతలు




విజయవాడ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా నశించాయని, అరాచకాలు పెచ్చు మీరుతున్నాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, యువత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసు కుంటున్నారని అన్నారు. పట్టించుకోవాల్సిన ప్రభుత్వం కనీసం పట్టించకోక పోవడం దారుణమన్నారు. గురువారం టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు, శాంతి భద్రతల విఘాతం, మహిళలపై దాడులు వంటి పలు అంశాలపై సమాచార హక్కు చట్టం ప్రకారం సమగ్ర వివరాలు ఇవ్వాలని విజయవాడలోని పలు స్టేషన్లో టీడీపీ నేతలు దరఖాస్తు చేశారు. ఈ కార్యక్రమంలో బత్తులకొండ పైడి శ్రీను, పరస అశోక్, పలగాని శివ, ఆరుమళ్ళ గోపిరెడ్డి, ఆలా తారక రామారావు, బంగారు నాయుడు, వేల్పుల రాజేష్, పిరియ సోమేశ్వరరావు, జాన్ వలి, దెందుకూరి మురళీకృష్ణంరాజు, భవాని, ఈశ్వర్, సుల్తాన్ పాల్గొన్నారు.

## టీడీపీతోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ

▲ నియోజకవర్గంలో ఇంటింటికి ప్రచారం చేపట్టిన భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ (చైతన్యరథం): టీడీపీతోనే ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ వ్యాఖ్యానించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ మండలం, బాచేపల్లి గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి టీడీపీ విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ... మహిళల ఆర్థిక స్వావలంబనకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహానాడులో ప్రకటించిన మ్యానిఫెస్టో చేయూతనిస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లికి ఏడాదికి రూ.15వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలుజేస్తామన్నారు. రాష్ట్రంలో యువతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన అన్యాయాలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

- అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి
- రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి చేయడమే ఏకైక లక్ష్యం
- జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి



**ఉప్పులూరు (చైతన్యరథం):** అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్ది దింపాలని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి కోరారు. పెద్దముడియం మండలం ఉప్పులూరు గ్రామంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో చదిపిరాళ్ల భూపేష్ పాల్గొన్నారు. మొదటగా మైసూర్ అమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు చేసి దర్శించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ .. ఈ ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు బస్సు చార్జీలు, ఇంటి పన్నుభారీగా పెంచా రన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైకాపా నాయకులు ఎన్ని కల హామీలను తుంగలో తొక్కారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఇవ్వగలం ద్వారా నిరుద్యోగ భృతిని 3000 రూపాయలు ఇస్తామన్నారు. మహి ళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తార న్నారు. కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. పేదలను సంపన్నులను చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమనారెడ్డి ఉప్పులూరు గ్రామ నాయకులు శివరాం రెడ్డి.శేఖర్ రెడ్డి. ప్రసాద్. గోపాల్. నెమ్మల దీన్నే. వెంకటేశ్వర్ రెడ్డి. వెంకటసుబ్బారెడ్డి. చిన్నపురెడ్డి. ఫక్రుద్దీన్. రవీంద్రారెడ్డి. నారాయణరెడ్డి. శివరాం రెడ్డి. శ్రీరాములు. చంద్రయ్య. బాలస్వామి. కొట్టాలపల్లి. నాగిరెడ్డి. వెంకట శివారెడ్డి. జంగాల పల్లె. సుధాకర్ రెడ్డి. షరీఫ్. ఇస్మాయిల్. చిన్న మాబు వల్లి. చిన్న బాబు.. మాబువల్లి. శివారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి. మా భాష. లాల్ బాషా. పాలూరు. సుధీర్ రెడ్డి. టీడీపీ నాయ కులు, కార్య కర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు వద్దిరాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

---

### జగనన్న సురక్ష కాదు..

# సురక్ష పేరుతో జగనన్న మరో కొత్త డ్రామా

- విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పార్లమెంటు సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) సూచనల మేరకు...

**విజయవాడ (చైతన్యరథం):** జగనన్న సురక్ష అనే పేరుతో కొత్త డ్రామాని ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రారంభించిందని విమర్శించారు. అది సురక్ష కాదని అది ప్రజలుపై కక్ష పెట్టుకోమని ఎమ్.ఎస్ బేగ్ అన్నారు. విజయవాడ గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ నాని సూచనల మేరకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోని 40వ డివిజన్ అధ్యక్షులు పొనుగు పాటి వెంకట సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ అలుగండ్ల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం జరిగింది.

**ఎమ్.ఎస్ బేగ్ మాట్లాడుతూ..** అధినేత చంద్రబాబు ప్రకటించిన 'భవిష్యత్తుకు గ్యారెంటీ' మేనిఫెస్టో ఉందో దానిని చూసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టిందని అందుకుగాను జగనన్న సురక్ష అనే పేరుతో కొత్త డ్రామాని ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రారంభించిందని విమర్శించారు. అది సురక్ష కాదని అది ప్రజలుపై కక్ష పెట్టుకోమని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం పై ఉన్న కక్ష ఏంటో అనేది ప్రజలు తమ ఓటుతో నిరూ పించుకోవ దానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోకి ప్రజల్లో గొప్ప ఆదరణ లభిస్తుందని దానిని గురించి ప్రజలకు పూర్తి గా వివరించడానికి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేస్తున్నామని అన్నారు.


**పొనుగుపాటి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ..**
జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్ గ్యారెంటీ అనే మినీ మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందని ప్రజల నుంచి కూడా స్పందన చాలా బాగుందని నేటి ఈ ప్రభుత్వము వచ్చిన దగ్గర నుండి డివిజన్ లో ఎటువంటి సమస్యలు తీర్చలేదని పైగా ఇంకా కొత్త సమస్యలు సృష్టించారని విమర్శించారు.

**క్లస్టర్ ఇంచార్జ్ అలుగండ్ల సుబ్బారెడ్డి మాట్లాడుతూ..**
భవిష్యత్తుకు గ్యారెంటీ అనే ఈ పథకాన్ని ప్రజల్లోకి వెళ్ళి వివరి0చడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని రానున్న రోజుల్లో ఇంకా ఉధృతంగా ప్రజల ని చైతన్య పరుస్తూ ఈ వైకాపా ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక పాలను ప్రజల కు తెలియపరుస్తూ మా ఈ మేనిఫెస్టోని డివిజన్లోని ప్రతి ఒక్క ఇంటి కి చేరవేసే దిశగా కృషి చేస్తామని. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తారని అన్నారు

ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రెటరీ నారాయణ,గణేష్, బ్రహ్మారెడ్డి,నారాయణ, సురేష్, శ్రీనివాస్ యాదవ్, రామానాయుడు,శ్రీనివాసరావు,శ్రీనివాసరావు,



ప్రసాద్,మ్ వెంకటేష్ , ఏసు,సాయి, పిచ్చయ్య, శివకిరణ్,ఆదినారాయణ, సుబ్బారాయుడు,సుభాని, రవి,వినోద్,నాగేశ్వరావు,రామ కృష్ణ , నాగేశ్వరరావు, జిల్లా కార్యాలయం కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి దనేకుల వెంకట సుబ్బారావు,జిల్లా ఉపాధ్యక్షులు సుఖసి కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి బేవర సాయి సుధాకర్, జిల్లా మైనా రిటీ సెల్ అధికార ప్రతినిధి సయ్యాద్ కరీముల్లా బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భానుప్రకాష్, యస్సి సెల్ అధ్యక్షులు ఎర్ర రామారావు నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, క్లష్టి ఇంచార్జీలు బూత్ ఇన్చార్జులు యూనిట్ ఇన్చార్జులు రాష్ట్ర నియోజకవర్గ జిల్లా కార్యవర్గ సభ్యులు అనుబంధ సంఘాలు మహిళ, యువత, టీడీపీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



బేతంచేర్ల పట్టణంలో టీడీపీ నాయకులు కీ.శే.బోయ వెంకటస్వామి కుటుంబ సభ్యులకు బేతంచేర్ల మండలం టిడిపి నాయకులు కలసి 2లక్షల రూపాయలు ఆర్థికసాయం డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి చేతులు మీదుగా అందజేశారు. ఏ కష్టం వచ్చిన తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని అన్నారు.



# యమున ఉగ్రరూపం

## - దేశ రాజధాని అతలాకుతలం -



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో యమునా నది ఉగ్రరూపం దాల్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా యమునా నది నీటిమట్టం ఈరోజు ఉదయం రికార్డు స్థాయిలో 208.48 మీటర్లకు చేరింది. ఒడ్డున ఉన్న లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో ఢిల్లీ నగరానికి వరద ముప్పు తీవ్రమవుతోంది. ఐటీఓ, ఎర్ర కోట, ఢిల్లీ సచివాలయం ఇప్పటికే జలమయమయ్యాయి. ఇండియా గేట్ ప్రాంతం కూడా వరద నీటితో నిండిపోతుందని అంచనా వేస్తున్నారు. యమునా నది ఒడ్డు నుంచి దాదాపు 4 కిలోమీటర్ల దూరంలో, వరద నీటిలో చిక్కుకున్న రింగ్ రోడ్డుకు సమీపంలో ఇండియా గేట్ ఉంది. ఈ నేపథ్యంలో నగరంలోని పాఠశాలలకు ప్రభుత్వం సోమవారం వరకు సెలవులు ప్రకటించింది. అత్యవసరమైతేనే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలని ఆదేశించింది.

ఢిల్లీ నగరంలో వర్షాలు అతిగా కురవలేదు, కానీ హిమాచల్ ప్రదేశ్ నుంచి వరద నీరు భారీగా యమునా నదిలోకి వస్తోంది. దీంతో ఈ నదిలో నీటి మట్టం గురువారం గత కాలపు రికార్డులను అధిగమించి, ప్రమాద స్థాయిని దాటి 208.48 మీటర్లకు పెరిగింది. 45 ఏళ్ళ క్రితం 207.49 మీటర్ల నీటి మట్టం నమోదైంది. ఢిల్లీ సచివాలయంలోని ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఆయన కేబినెట్ సహచరుల కార్యాలయాలు నీట మునిగాయి. రాజ్‌ఘాట్ నుంచి సచివాలయం వరకు ఉన్న రోడ్డు కూడా మునిగింది. ఇండియా గేట్ పరిసరాల్లోకి వరద నీరు చేరడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యకలాపాలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. అదేవిధంగా ట్రాఫిక్ జామ్‌లు ఇబ్బందిపెడుతున్నాయి. ప్రధాన మంత్రి కార్యాలయం, రాష్ట్రపతి నివాసం, హోం, ఆర్థిక, రక్షణ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖల కార్యాలయాలు కూడా ఈ ప్రాంతంలోనే ఉన్నాయి. ఇండియా గేట్ పక్కనే ఉన్న కర్తవ్యపథ్‌కు సమీపంలోనే రైల్ భవన్, ఉద్యోగ్ భవన్, శాస్త్రి భవన్, కృషి భవన్ ఉన్నాయి. యమునా నది పరిసరాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హర్యానాలోని హత్నికుండ్ బ్యారేజ్ నుంచి మరింత నీటిని విడుదల చేసే అవకాశం ఉండటంతో పార్లమెంటు, సుప్రీంకోర్టు, ఇండియా గేట్ మునిగిపోయే అవకాశం కనిపిస్తోంది. యమునా నది పైన రెండు ప్రధాన ఆనకట్టలు ఉన్నాయి. డెహ్రాడూన్‌లోని డక్‌పథర్, యమునా నగర్‌లోని హత్నికుండ్‌లలో ఈ ఆనకట్టలు ఉన్నాయి. వర్షాకాలంలో కురిసే వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడానికి వీలుండటం లేదు. అత్యధిక నీరు వరద రూపంలో ఢిల్లీ నగరంలోకి వస్తోంది. సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారి ఒకరు మాట్లాడుతూ, హత్నికుండ్ నుంచి నీరు గతం కన్నా చాలా వేగంగా ఢిల్లీకి చేరుకుందన్నారు. దీనికి ప్రధాన కారణం దురాక్రమణలేనని చెప్పారు. గతంలో నీరు వెళ్ళడానికి ఎక్కువ స్థలం ఉండేదని, అవన్నీ ఆక్రమణలకు గురి కావటంతో ఇప్పుడు చిన్న చిన్న స్థలాల్లోనే నీరు ప్రవహించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇళ్లలోకి వరద నీరు వచ్చి, ప్రజా రవాణాపై ప్రభావం చూపడంతో పాటు అత్యవసర చర్యలకు ఉపక్రమించారు. గంట గంటకు పరిస్థితి క్షీణించడంతో, కేంద్రం జోక్యం చేసుకోవాలని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కోరారు నగర పోలీసులు వరద పీడిత ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు విధించారు. ఔటర్ రింగ్ రోడ్డులోని కొన్ని భాగాలతో సహా పలు రహదారులపై నీటి ముంపు కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించడంతో పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి.

ప్రజా రవాణా, మెట్రో సేవలను వినియోగించుకునే వారికి సవాళ్లు ఎదురయ్యాయి. ఛాతీ స్థాయిలో నీరు ప్రవహించే ప్రాంతాల నుండి ప్రజలను పడవలపైసురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

యమునా నదీమట్టాలు పెరగడంతో మూడు ట్రీట్‌మెంట్ ప్లాంట్లు మూసివేయబడినందున ఢిల్లీ తాగునీటి సరఫరాపై కూడా ప్రభావం పడుతుందని భావిస్తున్నారు. యమునా నీటిమట్టం పెరగడం వల్ల అనేక నీటి శుద్ధి కేంద్రాలను మూసివేయాల్సి వచ్చింది. యమునా నది ఒడ్డున ఉన్న వజీరాబాద్ ప్లాంట్‌ను నేను స్వయంగా సందర్శించాను. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిన వెంటనే దాన్ని ప్రారంభిస్తాం' అని అరవింద్ కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. ప్రజలు సురక్షితంగా ఉండాలని, అవసరం మేరకు ఒకరికొకరు సహాయం చేసుకోవాలని కోరారు. సురక్షత ప్రాంతాలకు తరలింపు కోసం పౌరుల సహకారాన్ని కోరారు. ప్రాణాలను రక్షించడం చాలా ముఖ్యం. ఈ అత్యవసర పరిస్థితుల్లో ఒకరికొకరు సహాయం చేసుకోవాలని నేను ఢిల్లీవాసులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను" అని ఆయన ట్వీట్ చేశారు. యమునా నది నీటిమట్టం పెరగడంతో ముందుజాగ్రత్త చర్యగా నాలుగు యమునా వంతెనలపై ఢిల్లీ మెట్రో రైళ్లు గంటకు 30 కిలోమీటర్ల వేగంతో మాత్రమే నడుపుతున్నారు. యమునా నదిలో నీటిమట్టం పెరిగిన నేపథ్యంలో డజను జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం బృందాలను ఢిల్లీలో మోహరించినట్లు అధికారులు గురువారం తెలిపారు.

## టెస్లా ప్లాంట్ కోసం మస్క్ ముమ్మర యత్నాలు

**న్యూఢిల్లీ:** దేశంలో 500,000 ఎలక్ట్రిక్ వాహనాల వార్షిక సామర్థ్యంతో కార్ల ఫ్యాక్టరీని స్థాపించేందుకు టెస్లా విద్యుత్ కార్ల తయారీ సంస్థ అధినేత ఎలాన్ మస్క్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు జాతీయ మీడియా గురువారం తెలిపింది. ఈ ప్రతిపాదనపై భారత ప్రభుత్వంలోని కీలక వ్యక్తులతో టెస్లా చర్చలు ప్రారంభించిందని పేర్కొంది. టెస్లా ఎలక్ట్రిక్ వాహనాల ధరలు 20 లక్షల రూపాయల నుండి ప్రారంభమవుతాయని తెలిపింది. ఎలోన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా కంపెనీ ఇండో-పసిఫిక్ ప్రాంతంలోని దేశాలకు కార్లను రవాణా చేయాలని యోచిస్తున్నందున భారత్‌ను ఎగుమతి స్థావరంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ మీడియా తెలిపింది. అమెరికాలో గత నెలలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, మస్క్ సమావేశమైన సందర్భంగా భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం కుదిరింది.

## రెండు లక్షల కోట్లతో ఏపీలో హైవేల నిర్మాణం: గడ్కరీ



**తిరుపతి:** తిరుపతికి వచ్చే రోడ్లు అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి పరచాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. గురువారం తిరుపతి జిల్లాలో 2900 కోట్ల రూపాయల విలువైన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్ర మంత్రి శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు పెంచడం ద్వారానే పేదరికం నిర్మూలించగలమని తెలిపారు. రోడ్లు, విద్యుత్తు, పరిశ్రమలకు కావాల్సిన మౌలిక సౌకర్యాలు కల్పన తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏడు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.రెండు లక్షల కోట్ల రూపాయలతో రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో హైవేలు నిర్మిస్తామన్నారు. దీంతో ఆంధ్రప్రదేశ్ జీడీపీ దేశంలోనే అత్యధికం కాబోతోందన్నారు.

## భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి: మోదీ



**న్యూఢిల్లీ:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించినప్పుడే మండలి సంపూర్ణమవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఫ్రాన్స్ పర్యటనకు బయలుదేరి వెళ్లే ముందు ఆ దేశ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మాట్లాడుతూ ఇప్పుడు అత్యధిక జనాభా కలిగిన, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం తనకు సరైన స్థానాన్ని పొందాల్సిన అవసరం ఉందన్నారు. అత్యధిక జనాభా కలిగిన దేశం, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి శాశ్వత సభ్యత్వవ లేనప్పుడు ప్రపంచం కోసం మాట్లాడుతున్నామని భద్రతా మండలి ఎలా చెప్పుకోగలదని ప్రధాని మోదీ ప్రశ్నించారు. భారతదేశం పోషించాల్సిన పాత్రతో సహా, భద్రతా మండలిలో ఎలాంటి మార్పులను చూడాలనుకుంటున్నారనే విషయమై చాలా దేశాలు స్పష్టంగా ఉన్నాయని తాను భావిస్తున్నానన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కూడా ఈ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నారన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, అసమానమైన సామాజిక, ఆర్థిక వైవిధ్యంతో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ వెలుగొందుతోందన్నారు. అదే సమయంలో ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి సరైన స్థానం కల్పించేందుకు పలు దేశాలు, సంస్థలు కృషి చేస్తున్నాయని ఆయన అన్నారు.

చైతన్యరథం

# కెన్యాలో నిరసనకారులపై కాల్పులు

- ఆరుగురు మృతి -

నైరోబీ: కెన్యాలో పన్నుల పెంపునకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేస్తున్న నిరసన ప్రదర్శనలపై పోలీసులు జరిపిన కాల్పుల్లో ఆరుగురు మృతి చెందారు. అనేక మంది గాయపడ్డారు. దేశంలో ఇటీవల పన్నులు భారీగా పెంచటంతో ప్రజల్లో తీవ్రమన నిరసన వ్యక్తమవుతోంది. ప్రతిపక్షాలు ఎక్కడికక్కడ నిరసనలు వ్యక్తం చేస్తుండటంతో ప్రదర్శనలను ప్రభుత్వం నిషేధించింది. ప్రభుత్వ ఆంక్షలను ధిక్కరించి బుధవారం జరిపిన నిరసన ప్రదర్శనలపై పోలీసులు కాల్పులు జరపగా వివిధ ప్రాంతాల్లో ఆరుగురు మృతి చెందారు. పోలీసులు ముందుగా దేశ రాజధాని నైరోబీ, చుట్టుపక్కల ప్రాంతాల్లో నిరసనకారులపై టియర్ గ్యాస్ ప్రయోగించి చెదరగొట్టారు. నైరోబీని ఓడరేవు నగరమైన మొంబాసాకు కలిపే హైవేపై సమూహాలను చెదరగొట్టడానికి టియర్ గ్యాస్ ప్రయోగించి తరువాత కాల్పులు జరిపారు. ఆ దారిలో ఉన్న ఎమాలి పట్టణంలో జరిగిన కాల్పుల్లో ఒక వ్యక్తి చనిపోయాడు. మొలాంగో, కిటెంగేలా పట్టణా ల్లో జరిగిన హింసలో ఆరుగురు చని పోయారు. నిరసనలను ఇకపై సహించేది లేదని అంతర్గత మంత్రి కితురే కిండాకి హెచ్చరిక జారీ చేశారు. బుధవారం జరిగిన హింసలో పౌరులతో పాటు, పలువురు పోలీసులు కూడా గాయ పడ్డారన్నారు. నిరసనల ముసుగు లో విచ్చలవిడిగా అల్లర్లకు, దోపిడీలకు పాల్పడుతున్నా రన్నారు.



# పాకిస్తాన్‌కు ఊరట

- రుణానికి ఐఎంఎఫ్ ఆమోదం -




ఇస్లామాబాద్: నగదు కొరతతో అల్లాడుతున్న పాకిస్తాన్‌కు ఊరట లభించింది. దేశ ఆర్థిక స్థిరీకరణ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడానికి పాకిస్తాన్‌కు 9 నెలల తాత్కాలిక సర్దుబాటు కింద 3 బిలియన్ల డాలర్ల (సుమారు 24 వేల కోట్లు) రుణం ఇచ్చేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) బుధవారం ఆమోదం తెలిపింది. పాకిస్తాన్ ఆర్థిక స్థిరీకరణ కార్యక్రమానికి మద్దతుగా ఆ దేశానికి 9 నెలల తాత్కాలిక సర్దుబాటు కింద రుణం ఇచ్చేందుకు సంస్థ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ అంగీకరించిందని ఐఎంఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. అంతకుముందు జూన్‌లో, ఈ రుణానికి సంబంధించి పాకిస్తాన్, ఐఎంఎఫ్ మధ్య సూత్రప్రాయ ఒప్పందం కుదిరింది. తీవ్రమైన నగదు కొరత ఎదుర్కొంటున్న పాకిస్తాన్‌ను ఈ రుణం చాలా అవసరమైన ఉపశమనం. వడ్డీ రేట్లు పెంచడం, ఐఎంఎఫ్ షరతులకు అనుగుణంగా పన్నులను పెంచడం వంటి కఠినమైన ఆర్థిక చర్యలు తీసుకున్న తర్వాత ఈ రుణానికి ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ ఆమోదం తెలిపింది. పాకిస్తాన్ ఆర్థిక మంత్రి బుధవారం టెలివిజన్ ప్రసంగంలో మాట్లాడుతూ, మేము ఐఎంఎఫ్ నుండి 1 బిలియన్ డాలర్లు (సుమారు 800 కోట్లు) అందుకున్నాము. ఆ మొత్తాన్ని పాకిస్తాన్ స్టేట్ బ్యాంక్ ఖాతాలో జమ చేసింది అని చెప్పారు. పాకిస్థాన్ విదేశీ నిల్వలను పెంచేందుకు సౌదీ అరేబియా కూడా స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ ఖాతాలో 2 బిలియన్ డాలర్లు (సుమారు 1600 కోట్లు) జమ చేసినట్లు అంతకుముందు మంగళవారం ఇషాక్ దార్ ఆయన ప్రకటించారు.

సర్దుబాటు రుణానికి ఐఎంఎఫ్ ఆమోదం దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించే ప్రభుత్వ ప్రయత్నాలలో ఒక పెద్ద ముందడుగు అని పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. ఆర్థిక సవాళ్లను అధిగమించేందుకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. సహకారం అందించినందుకు ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జీవాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగం

- ప్రపంచ దేశాల అభ్యంతరాలు బేఖాతర్ -



సియోల్: ప్రపంచ దేశాల అభ్యంతరాలను లెక్క చేయకుండా ఉత్తర కొరియా తన కొత్త ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని గురువారం విజయవంతంగా పరీక్షించింది. గత కొద్దిరోజులుగా అమెరికా తక గగన తలాన్ని ఉల్లంఘిస్తోందంటూ హెచ్చరికలు జారీ చేస్తున్న ఉత్తర కొరియా తాజాగా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగంతో అమెరికాకు సవాల్ విసిరింది. ఉత్తర కొరియా ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే కేసీఎన్ఏ వార్తా సంస్థ నివేదిక ప్రకారం, ఇది ఒక కొత్త రకమైన ఘన-ఇంధన బాలిస్టిక్ క్షిపణి. దీనిని గత ఏప్రిల్‌లో ఒకసారి ప్రయోగించారు. గరిష్ట ఎత్తులో 1,001 కిలోమీటర్లు ప్రయాణించింది. సుమారు 70 నిమిషాల ప్రయాణం తరువాత జపాన్ సముద్రం అని కూడా పిలిచే తూర్పు సముద్రంలో పడిపోయింది. ఈ ప్రయోగానికి ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ మార్గనిర్దేశం చేసినట్లు పేర్కొంది. ఇది మొత్తం గ్రహాన్ని కదిలించిన "భారీ పేలుడు" అని పేర్కొంది. అమెరికా, దక్షిణ కొరియాలు తమ దేశానికి సంబంధించి వాటి విధానాలను మార్చుకునే వరకు ఈ ప్రయోగాలు ఆగబోవని కిమ్ స్పష్టం చేసినట్లు తెలిపింది. తాజా ప్రయోగంతో ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య సంబంధాలు అత్యల్ప స్థాయికి చేరుకున్నాయి.

ఇందుకు ప్రతిస్పందనగా, దక్షిణ కొరియా, అమెరికా దేశాలు భద్రతా సహకారాన్ని పెంచుకుంటున్నట్లు ప్రకటించాయి.

ఈ ప్రయోగం "కొరియా ద్వీపకల్పం శాంతి, భద్రతను దెబ్బతీసేలా తీవ్రంగా రెచ్చగొట్టడమేనని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్యసమితి ఆంక్షలను ఉత్తర కొరియా ఉల్లంఘిస్తోంద న్నాయి. ఈ రెండు దేశాలతో పాటు ఐక్యరాజ్యసమితి, ఫ్రాన్స్‌తో సహా దాని మిత్రదేశాలు కూడా ఉత్తర కొరియా చర్యను తీవ్రంగా ఖండించాయి.

# చైనాలో భారీగా తగ్గిన ఎగుమతులు

- తీవ్రమవుతున్న ఆర్థిక సవాళ్లు -

బీజింగ్: చైనా ఎగుమతులు జూన్‌లో ఊహించిన దాని కంటే ఎక్కువగా పడిపోయాయి. తీవ్రమవుతున్న ఆర్థిక సవాళ్లను అధిగమించేందుకు చైనా కిందామీదా పడుతున్న పరిస్థితుల్లో ఎగుమతులు అనుకున్నదానికన్నా మరింత తగ్గటం చైనా నాయకత్వానికి కొత్త తలనొప్పులు తెచ్చింది. మరిన్ని ఉద్దీపన చర్యలు ప్రారంభించాలనే ఒత్తిడి పెరుగుతోంది. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన చైనా ఇటీవల ఆర్థికంగా ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. దేశ ఆర్థికాభివృద్ధికి ఎగుమతులు చాలా కీలకం. అయితే గత అక్టోబర్ నుండి ఎగుమతులు క్షీణిస్తున్నాయి. చైనా కస్టమ్స్ విభాగం విడుదల చేసిన నివేదిక ప్రకారం ఆర్థికవేత్తల సర్వేలో అంచనా వేసిన 10 శాతం పతనం కంటే మరింత క్షీణించి జూన్‌లో ఎగుమతులు 12.4 శాతం తగ్గాయి. దిగుమతులు కూడా అదే కాలంలో 6.8 శాతం పడిపోయాయి, దేశీయంగా తగ్గుతున్న డిమాండ్‌పైనా ఆందోళనలను వ్యక్తమవుతున్నాయి.

చైనా వాణిజ్యంపై బయటి శక్తుల ప్రభావం కూడా ప్రస్తుత పరిస్థితికి కారణమనే వాదనలు వినిపిస్తున్నాయి. బీజింగ్ వాణిజ్యం, సాంకేతికతతో సహా అనేక సమస్యలపై అమెరికాతో దీర్ఘకాలంగా చైనాను వివాదాలు చుట్టు ముడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ 5 శాతం వృద్ధి లక్ష్యాన్ని సాధించడం అంత సులభం కాదని ఆ దేశ ఆర్థిక నిపుణులు అంటున్నారు.

# ముస్లింలలో పేదరిక నిర్మూలనకు తెలుగుదేశం పార్టీ విశేష కృషి

రూ 163కోట్లతో
ముస్లిం ఆడబిడ్డలకు
"దుల్హన్" పెళ్లి కానుకలు
అందజేశాం...




527మంది మైనార్టీ
విద్యార్థులను విదేశాలకు
పంపి చదివించిన
క్రెడిట్ చంద్రబాబుదే..



హజ్ యాత్రకు
5ఏళ్లలో
10వేలమందిని
పంపించాం.






ప్రతిఏటా 12లక్షల
ముస్లిం కుటుంబాలకు
"రంజాన్ తోఫా"
అందజేశాం



హైదరాబాద్,
కర్నూలులో
ఉర్దూ యూనివర్సిటీలు
నెలకొల్పాం.



"దుకాన్- మకాన్" వంటి
వినూత్న పథకాలను
తెచ్చాం.
ప్రతి ఏటా 10వేల మందికి
పైగా రుణాలిచ్చాం..



ముస్లింలకు
రాజకీయంగా,
సామాజికంగా
ప్రాధాన్యత ఇచ్చాం..



3హజ్ హవుస్ లు
నిర్మించిన ఘన
తెలుగుదేశం

